
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 5 నవంబర్ 2025 13 పేజీలు

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి



# నాయకుల అండ ....అధికారుల లాలు చీ..
# 100 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా

- హక్కు లేదు పత్రాలు లేవు అయినా అడిగే వారు లేరనే ధీమా.
- అడిగిన వారిని నయానో భయానో నోరు మూయించే ప్రయత్నం
- జగిత్యాల జిల్లా కేంద్రం నడిబొడ్డున విలువైన భూమి కబ్జా
- కబ్జా అంశాన్ని లేవనెత్తిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి





**సూర్య జగిత్యాల**

ఆక్రమించుకున్నోడిదే భూమి,అరిచినోడిదే హక్కు అన్న చందంగా తయారైంది జగిత్యాలలో అక్రమదారుల వ్యవహారం. ఎప్పుడో తాతల కాలం నాడు ప్రభుత్వం ప్రజల సౌకర్యం కోసం డీజిల్ పెట్రోల్ కిరోసిన్ కేంద్రం ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలాన్ని వినియోగించుకునేందుకు తాత్కాలిక అనుమతులు ఇవ్వడమే ఆ భూ అక్రమాదారుల పాలిట వరమైంది.ఆ కాగితాలను అడ్డుపెట్టుకొని నాలుగు గుంటల భూమికి మొదలు మరొక 16 గుంటల భూమిని తమ కబ్జాకు తీసుకుని వారసత్వంగా పంచుకొని కమర్షియల్ కాంప్లెక్స్ లు నిర్మించి నెలకు లక్షలాది రూపాయల కిరాయిలు పొందుతున్నారు. వంద కోట్ల రూపాయల భూమిని తన కాలి కింద దానిపై మాట్లాడుతున్న గొంతేతి ప్రశ్నిస్తున్న వారిని మరో కాలితో తొక్కిపెట్టి తన భూ అక్రమ భాగోతం నిరాటంకంగా కొనసాగిస్తున్నారు.

2లో

### ఉపకరణాల పంపిణీ శిబిరాలను
## దివ్యాంగులు, వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- అలింకో ఉపకరణాలు, సహాయక పరికరాలతో మేలు...
- పరికరాల ఎంపిక శిబిరం, కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

**సూర్య ఇల్లంతకుంట**

అలింకో, ఏడీఐపీ, ఆర్వీవై ఆద్వర్యంలో దివ్యాంగులు, వృద్ధులకు సహాయ ఉపకరణాల పంపిణీకి నిర్వహిస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కోరారు.మంగళవారం మండల కేంద్రం లోని రైతు వేదిక లో అలింకో, ఏడీఐపీ ఆర్వీవై ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ఈ సందర్భంగా దివ్యాంగులు, వృద్ధులకు ఎంపిక కోసం చేస్తున్న ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.



(మిగతా 2లో)

## గడ్డి మందు తాగి స్కూల్ విద్యార్థుల ఆత్మహత్యాయత్నం

- ప్రిన్సిపాల్ దండించాడని మనస్థాపం
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలోని ఎస్ వి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన ఇద్దరు హాస్టల్ విద్యార్థులు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించడం సంచలనం సృష్టించింది వీణవంక మండల కేంద్రానికి చెందిన బండి రామ్ చరణ్, కేతిరి చరణ్ కుమార్ (మిగతా 2లో)





## కొండగట్టులో పోటెత్తిన భక్తులు



**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజ నేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది.తెల్లజామున నుంచి స్వామి వారి దర్శనానికి భక్తులు గంటల తరబడి క్యూ లైన్‌లో వేచించి అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లిం చారు.వై జంక్షన్ వద్ద భారీగా వాహనాలు రావడంతో ట్రాఫిక్ జామ్ కావడంతో ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ టాపిక్ క్లియర్ చేశారు.

# నాయకుల అండ...అధికారుల లాలు చీ...100 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా

సూర్య జగిత్యాల



వివరాల్లోకి వెళితే సర్వే నెంబరు 138లో 14.04 ఎకరాల భూమి ఉంది. ఇదే సర్వే నెంబరు నుండిగతంలోనే పార్కు, సబ్ స్టేషన్, ఆర్ అండ్ బి కార్యాలయం, ఫైర్ స్టేషన్‌కు స్థలాలను కేటాయించారు. ఈ కేటాయింపులన్నీ ప్రభుత్వం ప్రజా అవసరాలకు ఉపయోగపడే విధంగా జరిగాయి. మరో నాలుగు గుంటల భూమి భూమిలో 1952 ప్రభుత్వం జగిత్యాల ప్రజల సౌకర్యం పెట్రోల్ డీజిల్ కిరోసిన్ సప్లై చేసేందుకు గాను ఒక స్టాక్ పాయింట్ ని ఏర్పాటు చేసేందుకు ఈప్రాంతంలో నాలుగు గుంటల భూమిని అనుమతి ఇచ్చింది. ఇక అప్పటి నుంచి ఇంధన స్టాక్ పాయింట్‌గా కార్యకలాపాలు సాగించిన సదరు అప్పటి వ్యాపారి కాలక్రమములో కేటాయించబడిన నాలుగు గుంటలకు అదనంగా మరో 16 గుంటలు కలుపుకొని మొత్తం 20 గుంటలు కబ్జా చేసినట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆరోపించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో భూమి కేటాయింపబడిన దారం వీర మల్లయ్య ముగ్గుర్లు కూతుర్లు వారసులుగా తెరపైకి వచ్చారు. ప్రభుత్వ భూమిని మూడు వాటాలుగా పంచుకున్నారు. వారిలో ఒకరి కుమారుడే మంచాల కృష్ణ. మిగతా రెండు భాగాలు స్థానికంగా పేరెన్నిగా కలిగిన వ్యక్తులుగా ఉన్నారు. వారిలో ఒకరు భీమలింగం వారసులు తమ వాటాను గతంలోనే అమ్మగా దానిని తిరుపతి గౌడ్ అనే వ్యక్తి ప్రభుత్వ భూమిని ఖరీదు చేసి అక్కడ బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహిస్తున్నారు. మరో భాగంలో బాలకృష్ణ బార్ అండ్ రెస్టారెంట్ తో పాటు మరో 35 కమర్షియల్ షెటర్లు ఈ ప్రాంతంలో నిర్మాణం జరిగాయి. వీటికి ఏటా సుమారు 1.5 కోట్ల రూపాయలు రెంట్లు రూపంలో ఈ కబ్జాదారులు పొందుతున్నట్లు తెలుస్తోంది. ఇలా ప్రభుత్వ భూమిని ప్రభుత్వం నిర్దేశించిన నియమాలకు విరుద్ధంగా ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా స్వప్రయోజనాల కోసం యదేచ్ఛగా వాడుకుంటూ కోట్లాది రూపాయల ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన డబ్బును సొంత జేబుల్లోకి మళ్ళించుకుంటూ అధికారులను, రాజకీయ నాయకులను తన జేబు మనుషులుగా మార్చుకున్నారు భూ కబ్జాదారులు. కానీ ఏనాటికైనా పాపం పండక పోదా అన్నట్టుగా ఈ కబ్జాదారుల బాగోతం బండారం బుట్ట బయలయింది. మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి ఈ ప్రభుత్వ భూమి కబ్జాపై ఈ కబ్జాదారులపై తనకు సమాచారం తెలియగానే తన ఆలోచనను బయటపెట్టారు. దీంతో కబ్జా వ్యవహారం జిల్లా ప్రజలందరికీ తెలిసిపోయింది. దీంతో గుమ్మడి కాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి 100 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారాన్ని బయట పెట్టడంతో అప్రమత్తమైన భూకబ్జాదారులు అకస్మాత్తుగా రాత్రికి రాత్రి విలేకరుల సమావేశం పెట్టి ఈ భూమి తమది అంటూ చెప్పుకొచ్చారు కానీ ఎటువంటి ఆధారం, హక్కు పత్రాలు చూపించలేకపోయారు. అయినప్పటికీ ప్రజలను మభ్యపెడుతూ మాయమాటలతో ఈ భూమి తామే ఖరీదు చేసి నట్లుగా చెప్పుకుంటూ ఇప్పటికీ ప్రజలను మోసం చేస్తున్నారు. అధికారులను రాజకీయ ఒత్తిడిలతో భయభ్రాంతులకు గురి చేస్తూ నాయకులని తమ జేబులో పెట్టుకున్న ఒక కబ్జాదారుడు హైదరాబాద్ రాష్ట్ర మంత్రుల వద్దకు సైతం వెళ్లి తన భూమిని కాపాడుకునేందుకు పైరవీ కొన సాగిస్తున్నాడు. ఏది ఏమైనా 100 కోట్ల రూపాయల విలువైన భూమి ప్రజా ప్రయోజనాలకు వాడాలి తప్ప ఇలా నాయకులు సైతం అటువంటి భూ అక్రమ దారుడికి మద్దతుగా నిలవడం ఏంటని జగిత్యాల ప్రజలు సదరు నాయకులను నిలదీస్తున్నారు. ఈ అంశాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేవనెత్తినప్పటినుండి జిల్లా కేంద్రంలో జీవన్ రెడ్డికి అభిమానుల సంఖ్య పెరిగిపోయింది. జీవన్ రెడ్డికి పెరిగిన అభిమానాన్ని చూసి జీవన్ రెడ్డి కార్యకర్తల్లో ఉత్సాహం మరింత రెట్టింపు అయిందని, ఈ అంశాన్ని పట్టు విడవకుండా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు మాజీ మంత్రిని కోరుతూ నిరంతరం ప్రోత్సాహాన్ని అందిస్తు న్నారు. కార్యకర్తలు కోరిన విధంగా అభిమానుల సంతోషాలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఈ అంశంపై రాజీలేని పోరాటం చేస్తే భవిష్యత్తులో ప్రజలు ఆయనని చిర స్థాయిలో చిరకాలం గుర్తుంచుకుంటారనేది కాదనలేని వాస్తవం. కాగా మాజీ మంత్రి జీవన్ రెడ్డికి తాము ఎప్పుడు ఏది తక్కువగా చూసుకోలేదని భూ కబ్జాదారులలో ఒకరైన మంచాల కృష్ణ విలేకరుల సమావేశంలో పేర్కొనడం చర్చనీయాం




శమైంది. ఏది ఏమైనా ఒక పేదవాడు తన బతుకు తెరువు కోసం చిన్న పాటి టెలాను రోడ్డు ఫుట్పాత్ పై వేసుకుంటే బలవంతంగా ఊడ పీకి పారేసే మున్సిపల్ అదికారులు ఇన్ని కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని కబ్జాదారుకు ఎలా కట్టబెట్టారు అనేది అంతు చిక్కని ప్రశ్నగా మారింది. ఈ వ్యవహారంలో నాయకుల మాట వింటున్నామని మున్సిపల్ అధికారులు చేతులెత్తేస్తుండగా నాయకులు ఏమో అరెరే మాకు ఇంత వరకు విషయం తెలియనే లేదే అంటూ ఈ వ్యవహారాన్ని తమ స్థాయిలో చల్లపరిచేందుకు ప్రయత్నాలు చేస్తుండడం కోసం మెరుపు. ఏది ఏమైనా 100 కోట్ల విలువ గల భూమిని కబ్జాదారుల నుండి సాధించి ప్రజా ప్రయోజనాల కోసం వినియోగపడేలా చేసే నాయకుడికే భవిష్యత్తులో ప్రజలు పట్టం కడ తారని రాజకీయ విశ్లేషకులు, సామాజిక కార్యకర్తలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# గడ్డి మందు తాగి స్కూల్ విద్యార్థుల ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజి తరువాయి)



అనే విద్యార్థులు జమ్మికుంట పట్టణంలోనే ఎస్ వి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రభుత్వం నిధులతో నడుస్తున్న బెస్ట్ అవైలబుల్ ట్రైబల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నారు సోమవారం హాస్టల్ నుండి బయటికి వెళ్లి వచ్చారు వారు సిగరెట్లు తాగుతున్నారన్న అనుమానంతో హాస్టల్ వార్డెన్ వారిని కొట్టి మందలించి మరునాడు తల్లిదండ్రులను తీసుకురమ్మని ఆదేశించారు దీనితో భయపడిన ఇద్దరు విద్యార్థులు తిరిగి హాస్టల్ బయటికి వెళ్లి పట్టణం లో ఫర్టిలైజర్ షాప్ లో గడ్డి మందును కొనుగోలు చేశారు సోమవారం రాత్రి భోజనానంతరం ఇద్దరు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు ఉదయం ఇది గమనించిన పాఠశాల యజమాన్యం పక్కనే ఉన్న సంజీవిని ఆసుపత్రిలో చేర్పించి తల్లిదండ్రులకు సమాచారం అందించారు కాగా సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల సభ్యులు పాఠశాల ముందు చేరి ఆందోళన నిర్వహించారు పాఠశాల నిర్వహణ సరిగా లేకపోవడం వలన ఈ సంఘటన చోటు చేసుకుందని ఆరోపించారు యాజమాన్యంపై




కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు జమ్మికుంట పోలీసులు కేసు నమోదు చేసుకోగా హుజురాబాద్ ఏసిపి మాధవి జమ్మికుంట సిఐ రామకృష్ణ విద్యార్థులతో మాట్లాడి వివరాలకు తెలుసుకున్నారు జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సంగీత జమ్మికుంటకు చేరుకునే విచారణ జరిపారు ప్రస్తుతం విద్యార్థులు ఐసీయూలో చికిత్స పొందుతున్నారు కాగా మెరుగైన చికిత్స కోసం విద్యార్థులను వరంగల్ లోని ఆసుపత్రికి తరలిస్తున్నారు

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు ఎంపిక

సూర్య వీణవంక



వీణవంక మండలంలోని ఘన్ముకుల మోడల్ స్కూల్ విద్యార్థినులు హుజురాబాద్ బాయ్స్ హైస్కూల్ లో నిర్వహించిన ఎస్జీఎఫ్ ఉమ్మడి జిల్లా స్థాయి సెపక్ తక్రా పోటీలలో ఎంపికయ్యారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు అండర్ - 14 విభాగంలో శ్రీ చందన, అండర్ - 17 విభాగంలో హర్షిక ఎంపికైనట్లు ఎస్జీఎఫ్ సెక్రెటరి వేణు గోపాల్ తెలిపారు. అదే విధంగా త్వరలో మహబూబాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులని పాఠశాల ప్రిన్సిపాల్ మోఈజ్ బేగ్, వ్యాయామ ఉపాధ్యాయుడు షాబీర్ పాషా, సెపక్ తక్రా కన్వీనర్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

## అర్ధరాత్రి కారు బీభత్సం...- తప్పిన పెను ప్రమాదం

సూర్య శంకరపట్నం




శంకరపట్నం మండలంలోని కేశవపట్నం ప్రధాన రహదారిపై సోమవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హుజురాబాద్ ఇందిరా నగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ బదేల మహేందర్ నిర్మల్ నుండి తిరిగి వస్తుండగా కేశవపట్నం వద్ద కారు అదుపు తప్పి విద్యుత్ స్తంభం, భూపతి ప్రసాద్ ఇంటి మెట్లను ఢీ కొట్టింది. దీంతో ఇంటి మెట్లు కూలిపోయి ముందు నిలిపిన ద్విచక్రవాహనం దెబ్బ తిన్నది. అదృష్టవశాత్తు ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. డ్రైవర్ మహేందర్ సురక్షితంగా బయటపడ్డాడు. ఈ ఘటనలో భూపతి ప్రసాద్‌కు ఆర్థిక నష్టం వాటిల్లింది. సమాచారం అందుకున్న పోలీసులు వంశీకృష్ణ, రాములు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.

# ఉపకరణాల పంపిణీ శిబిరాలను..దివ్యాంగులు, వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలి.

(మొదటి పేజి తరువాయి)



ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, వయో వృద్ధులు ఉపకరణాలు, సహాయక పరికరాల గుర్తింపు కోసము క్యాంపులు నిర్వహిస్తున్నారని వివరించారు. అర్హులందరూ పాల్గొనాలని సూచించారు. దివ్యాంగులు యూడీఐడీ కార్డ్ కోసం మొబైల్ లేదా మీ సేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు కేటాయించిన తేదీల్లో దవాఖానకు వెళ్లాలని, అక్కడ అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. దివ్యాంగులపై వివక్ష చూపవద్దని, అందరితో సమానంగా గౌరవించాలన్నారు. అర్హులకు పరికరాలు అందిస్తున్న అలింకో బాధ్యులను అభినందించారు. శిబిరాల్లో అర్హత సాధించిన వారికి చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్ళు, రోలెటర్స్, ఎం ఎస్ ఐ ఈ డీ కిట్ / ఎం ఆర్ కిట్, స్మార్ట్ కేన్, అంధుల చేతి కర్ర, ఎల్ బో క్రచ్చేస్, అంధ విద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు సహాయక పరికరములు అందిస్తారని వెల్లడించారు. ట్రై పాడ్, టెట్రా ప్యాడ్,చేతి కర్రలు, వీల్ చైర్, వాకర్స్, వాష్ రూమ్ వీల్ చైర్, నడుం పట్టి, మెడ పట్టి, వినికిడి యంత్రాలు, ఫూట్ కేర్ యూనిట్, వాకింగ్ స్టిక్ విత్ సీట్, చంక కర్రలు, ఫోమ్ కుషన్, మోకాళ్ళ పట్టీలు, సహాయక పరికరములు ఇస్తారని తెలిపారు. దివ్యాంగులు, వృద్ధులు కావాల్సిన పత్రాలు వెంట తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎంపీడీఓ శశికళ,ఐకేపి ఎపిఎం లత మంగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



**- కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర**

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర అందుతుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో నిర్వహిస్తున్న ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు, కొనుగోళ్లు పరిశీలించారు. రైతులకు అన్ని వసతులు కల్పించాలని, తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి తరలించాలని అధికారులకు సూచించారు.

**- ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని వినియోగించుకోవాలి.**

అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సాయాన్ని వినియోగించుకొని నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఇల్లంతకుంట లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో లబ్ధిదారులు తమ కలల ఇంటిని పూర్తి చేసుకోవాలని సూచించారు. సందర్భనలో గృహ నిర్మాణ శాఖ పీడీ శంకర్, ఎంపీడీఓ శశికళ, తదితరులున్నారు.



## సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

సూర్య జగిత్యాల

మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన నేపథ్యంలో సుదర్శన్ రెడ్డి నివాసంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చన్ని అందజేశారు





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 5 నవంబర్ 2025 3




## సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి
# మద్దతు ధర పొందాలి

### - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
### - పత్తి కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

పత్తి రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. పత్తి కొను గోళ్లు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సీసీఐ, మార్కెటింగ్ ఇతర శాఖల అధికారులతో మంగళ వారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు.పత్తి నాణ్యత ఆధారంగా క్విం టాలుకు రూ.7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు.కపాస్ కిసాన్ ఆప్లో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఆదేశించారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలు, మార్కెటింగ్ కార్యాలయాలు, రైతు వేదికల్లో రైతులు స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు సహాయం చేయా లని సూచించారు. ఆయా కొను గోలు కేంద్రాల్లో 42 మంది రైతుల నుంచి 852 క్వింటాళ్ల పత్తి కొను గోలు చేశారని వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళ్లు పక్కాగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీ చంద్రయ్య, మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సీసీఐ సీపీఓ రఘురామ్, అగ్నిమా పక శాఖ, రవాణా శాఖ అధికారులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ కంప్లైంట్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### - జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి బి. పుష్పలత

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

ఈ నెల 15న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్‌లో ప్రైవేట్ కంప్లైంట్ కేసులు, పాత కేసుల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఇన్‌ఛార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు బి.పుష్పలత అన్నారు.మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులతో స్పెషల్ లోక్ అదాలత్ పై సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ




సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రజలమేలు కోసం పాత కేసుల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న చిన్న క్రిమినల్ కేసులు, ఇతర కంపౌండబుల్ కేసులను ఆధునిక పద్ధతుల్లో సమర్థవంతంగా పరిష్కరించేందుకు, ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని అన్నారు.కోర్టులపై కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, ప్రజలకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని గుర్తుచేశారు.ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జె. శ్రీనివాసరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రజలకు సత్వర న్యాయం

### - పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**సూర్య, ఎల్లారెడ్డిపేట**

స్టేషన్ కు వచ్చే ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూస్తామని రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి. గీతే అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి, పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ పరిధిలో కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొని, ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యటిస్తు ప్రజలలో తస్సంబంధాలు మెరుగు పర్చుకుంటు గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని ఆదేశించారు.పెట్రోలింగ్ సమయంలో రౌడి షీటర్స్ లని తనిఖీ చేయాలని,ప్రతి రోజు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. వారి వెంట ఎస్ఐ రాహుల్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ ఆత్మీయ సమ్మేళనం

### - 50 వసంతాల తర్వాత ఆత్మీయ కలయిక

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1974-75 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఏర్పాటు చేసుకున్నారు. ఆనాటి విద్యార్థులంతా ఒకే చోట కలిసి జరిగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారు చదివిన పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించారు. విద్యార్థులు రాసిన పద్యాలు, కవితలు పుస్తక ముద్రణ కొరకు ఆర్థిక సాయం చేస్తామని పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను పాఠశాలలోని బాలకవులను సన్మానించారు.




## గురుకులాల్లో మిగిలిన సీట్ల భర్తీ
## కౌన్సెలింగ్ పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

### - చిన్న బోనాలలో కౌన్సెలింగ్ ప్రక్రియ పరిశీలించి, అధికారులకు సూచనలు

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలిన సీట్ల భర్తీకి మంగళవారం నిర్వహిస్తున్న కౌన్సెలింగ్‌ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. 2025-2026 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీకి ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాలలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం కౌన్సెలింగ్ నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు.ఆ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధ డెస్కులు, సర్టిఫికెట్ల పరిశీలనను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల కో ఆర్డినేటర్ జె జె థెరిసా తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి బంగారు ఆభరణాలు అందజేత

**సూర్య, రుద్రంగి**



మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ పిట్టల నరేష్ రుద్రంగి ప్రహ్లాద పర్వతంపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి మంగళవారం సుమారు 5 లక్షల విలువగల బంగారు పట్టెనామాలు, కూర మీసాలను ఆలయ కమిటీ చైర్మన్ కొమిరె శంకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శంకర్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి భక్తుడైన పిట్టల నరేష్ బంగారు ఆభరణాలు అందజేయడం జరిగిందన్నారు. దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాడిశెట్టి ఆనందం, ఆకుల గంగాధర్, గండి నారాయణ, పల్లి గంగాధర్, కర్రవత్తుల దేవేందర్, ఆకుల పెద్దన్న తో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి స్కూల్లో ముందస్తు కార్తీక మాస వేడుకలు

**సూర్య, రుద్రంగి**



మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మంగళవారం ముందస్తు కార్తీక మాస పూజలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయినులు తులసి దేవికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ శివునికి, విష్ణువుకు అత్యంత ప్రీతిమయమైనది కార్తీక మాసం అన్నారు. కార్తీక మాసం సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయినీలతో తులసి పూజ, కార్తీక దీపోత్స కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు ఈపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగా నర్సయ్య, పడాల సురేష్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన లెక్చరర్ కడార్ల శ్రీలక్ష్మి

**సూర్య, తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన డిగ్రీ మహిళా కళాశాలలో కడార్ల శ్రీలక్ష్మి లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్ర విభాగం నుండి పీహెచ్డీ, డాక్టరేట్, స్టడీ ఆఫ్ పెస్టిసైడ్స్ టాలరెంట్ బ్యాక్టీరియా, ఇట్స్ మోడ్ ఆక్షన్ అండ్ ప్లాంట్ గ్రోత్ ప్రమోటింగ్ ఆక్టివిటీస్ అనే అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ బి రజని పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి సిద్ధాంత గ్రంథం అందజేశారు.యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ కాలేజ్ ఓయూ సెమినార్ హాల్లో నిర్వహించిన మౌఖిక పరీక్షకు ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి, ప్రొఫెసర్ డాక్టర్ నాగేశ్వర్ ఎక్స్టర్నల్ ఎగ్జామినర్స్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన లెక్చరర్ శ్రీలక్ష్మిని ప్రభుత్వ గిరిజన డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు.





# ఇంచార్జ్ ప్రిన్సిపల్ వేధిస్తుంది... ఈ ప్రిన్సిపల్ మాకొద్దు...

**- సోషల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థులు - కళాశాల ముందు ధర్నా**



**సూర్య మెట్‌పల్లి**

ఇంచార్జ్ ప్రిన్సిపల్ తమను వేధి స్తోందని ఆ ప్రిన్సిపాల్ తమకువద్దంటూ పట్టణానికి చెందిన సోషల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థులు ఆరోపించారు. మంగళవారం ప్రిన్సిపాల్ వద్దంటూ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ కళాశాల ఎదుట జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సోషల్ వెల్ఫేర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ మీకు తిండి పెట్టడం దండగ అని అంటూ అనవసరంగా కొడుతుందని. కళాశాలలోని లెక్చరర్‌లను వేధిస్తుందని గురుకుల పాఠశాలలో కళాశాల ఉండ దంతో కళాశాల విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని కళాశాల ఇక్కడ అవసరం లేదని పేపర్ పై రాసి అధికారులకు పంపాలని విద్యార్థులను, లెక్చరర్లను వేధిస్తోందని ఇంచార్జ్ ప్రిన్సిపల్ వేధింపులు భరించలేక ఇద్దరు లెక్చరర్లు ఇక్కడి నుండి వెళ్లిపోయారని ఆరోపించారు. ప్రిన్సిపల్ చెప్పినట్లు వినకుంటే ఇష్టం వచ్చిన రీతిగా మాట్లాడుతూ కొడుతుందని, పేరెంట్స్ తమను చూడడానికి వస్తే పేరెంట్స్‌ని కలవనివ్వదని పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లో ప్రశ్నిస్తే దురుసుగా సమాధానం చెప్పడం కాకుండా పేరెంట్స్‌ని బూతులు తిడుతుందని ఆరోపించారు. సంబంధిత అధికారులు అక్కడికి చేరుకుని విచారణ చేపడతామని ధర్నా విరమించాలని కోరగా ప్రిన్సిపల్ ఇక్కడి వెళితేనే ధర్నా విరమిస్తామని తేల్చి చెప్పడంతో ఇంచార్జ్ ప్రిన్సిపల్ లీవ్ లెటర్ రాసి అక్కడి నుండి వెళ్లిపోయింది. దీంతో విద్యార్థులు ధర్నా విరమించారు. విద్యార్థులు చేపట్టిన ధర్నాతో కిలోమీటర్ మేరా వాహనాలు నిలిచిపోయాయి. ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.



# మంచాల పెట్రోల్ బంక్ వెంటనే తొలగించాలి

**- బిజేపి నాయకుల డిమాండ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ చౌరస్తా వద్ద గల మంచాల పెట్రోల్ బంక్ వెంటనే తొలగించాలని బిజెపి నాయకులు మంగళవారం తహసీల్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ ఇది మున్సిపాలిటీ చేతగానితనం, అధికారుల పట్టింపులేనితనం, పాలకవర్గాల అవినీతి వల్లే 100 కోట్లకు పైగా విలువ చేసి మున్సిపల్ భూమి అన్యాక్రాంతమైందని అన్నారు. 70 ఏళ్ల సమస్యను మున్సిపాలిటీ పరి ష్కరించలేకపోతున్నదంటే పాలక వర్గాలు, అధికారుల్లో ఎంతటి నిర్లక్ష్యం, అవినీతి ఉన్నదో అర్థం చేసుకోవచ్చు అని విమర్శించారు.



1964లో వివాదం ఏర్పడినప్పుటి నుంచి మున్సిపల్ పాలకవర్గాలు భూమిని స్వాధీనం చేసుకునే అంశంపై దృష్టిపెట్ట లేదు. బంక్ యాజమాన్యంతో కుమ్మక్కయి ఎన్నడూ పట్టించుకున్న దాఖలాలు లేవు.యావర్ రోడ్డు విస్తరణ నినాదం కేవలం ఎన్నికల హామీగానే మారిపోయిందని, రోడ్డు వెడల్పు లేక ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందుతున్న అధికార పార్టీ నాయకులు పట్టించుకోవడంలేదని బిజెపి నాయకుల ఆరోపించారు. వెంటనే బంక్‌నీ, కాంప్లెక్స్‌నీ తొలగించాలని డిమాండ్ చేశారు లేని యడల బిజెపి మున్సిపల్ కార్యాలయం పెట్రోల్ బంక్ ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాజు, సీనియర్ నాయకులు సిపెల్లి రవీందర్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ లింగాంపెట్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, మాజీ బిజెపి పట్టణ అధ్యక్షుడు అంకర్ సుధాకర్, టకుర్ కిషోర్ సింగ్, బషెట్టి ప్రభాకర్, మాడిషెట్టి మల్లేశం, నవ్వాట్ సురేష్, బుర్ర ప్రమోద్, గొడిసెల నాగరాజు, బిట్టు, నరేష్, నల్ల నారాయణ రెడ్డి, ఎడమల వెంకట్ రెడ్డి, ఎర్ర శ్రీనివాస్, వేముల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య మల్లాపూర్**



రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పంటని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని డిఆర్డివొపిడి రఘువరణ్ సూచించారు. దళారులకు అమ్మితే తూకంలో మోసం, ధరల్లో వ్యత్యాసం చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. మండలంలోని ముత్యంపేట్, రాఘవపేట్, సిరిపూర్, మొగిలిపేట్, ఓబులాపుర్, వాల్గొండా, కూస్తాపూర్, రత్నపూర్, వెంకట్రావుపెట్, గొర్రెపెల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడపుల పుష్పలత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. ఎప్పటి కప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు వచ్చే విధంగా చూడాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శంకర్, ఎంపీఓ జగదీష్, మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ ఇట్టేడి నారాయణ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపధ్యక్షుడు గాజుల గంగాధర్, ఐకెపి సీసీలు, లక్ష్మిరాజం, శ్రీనివాస్, స్రవంతి, పుష్పలత, గ్రామ ఐక్య మహిళా సంఘం మండల అధ్యక్షురాలు తేజశ్రీ, నాయకులు అంత డపుల నర్సయ్య, సోమ నాగార్జున్ రెడ్డీ, నత్తి రాము, సింగరి మహేంధర్, జమాల్, పోతు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఏఎస్ఐ చేయూత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని పురాణిపేటకు చెందిన మార రమేష్ వసంతలు చిన్న కిరాణం దుకాణం నడిపిస్తూ కిరాయికి ఉంటున్నారు. గత ఆరు నెలల నుంచి కడుపునొప్పితో బాధపడుతూ లివర్ ఇన్ఫెక్షన్ వచ్చిందని మందులు వాడిన తగ్గనందున హెర్నియా కూడా వచ్చిందని ఆపరేషన్ వెంటనే చేయాలని దానికి ఒక లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. చికిత్సకు చేయూత నివ్వమని ప్రార్థించగా, ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ నిర్వహిస్తున్న వాసవి సేవాదళ్, జగిత్యాల మూడు వాట్సాప్ గ్రూపుల ద్వారా దాతల ద్వారా రూ.47,969 సహాయం సేకరించారు. అట్టి డబ్బును స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ చేతుల మీదుగా అందజేసినారు. ఇట్టి కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ జగిత్యాలలో పని చేస్తున్న ఎస్ఐ సతీష్ పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ తోటలను పరిశీలించిన అధికారులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల్ రూరల్ మండలం లోని అంతర్గామ్ గ్రామంలో ఆయిల్ పామ్ తోటలను జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జి. శ్యాంప్రసాద్,జగిత్యాల్ నియోజకవర్గ ఉద్యాన అధికారి కె. స్వాతి,లోహియా ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు మంగళవారంం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయిల్ పామ్ తోటల్లో వచ్చే చీడ పీడలు, తెగుళ్ళు, పోషక లోపాలను గుర్తించడం వాటి యాజమాన్య పద్ధతులు శ్యామ్ ప్రసాద్ వివరించారు.ప్రస్తుతం తోటలలో బోరాన్ లోపం ఉందని, ప్రతి చెట్టుకు 100 గ్రాములు బోరాన్ వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఉద్యాన విస్తరణ అధికార్లు అన్వేష్, అనిల్, లోహియా కంపెనీ మేనేజర్ విజయభరత్, క్షేత్ర సిబ్బంది రమణ, అంబారి పేట, అంతర్గం గ్రామ ఆయిల్ పామ్ రైతులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ పెన్షన్ పై ఉత్తర్వులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఉద్యోగ విరమణ తరువాత వివాహం చేసుకుంటే ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వబడదని రాష్ట్ర ప్రభుత్వం వివరాణాత్మక ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ జీవో ఎమ్మెస్ నెంబర్ 335కు సవరణ చేస్తూ ఈ ఉత్తర్వులు మెమో నెంబర్.149 ద్వారా ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వుల వివరాలను పెన్షనర్ల సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు.

# వైభవంగా బ్రహ్మోత్సవాలు

**- స్వామివారిని దర్శించుకున్న ట్రైని అదనపు కలెక్టర్**

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు స్వామి వారికి అభిషేకాలు హెూమాలను అర్చకులు యధావిధిగా నిర్వహించారు సాయంత్రం స్వామివారు గరుడ వాహనంపై గ్రామంలో ఊరేగారు. ట్రైనీ అదనపుకలెక్టర్ కన్నం హరిణి కోవెలలో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు పంచామృత అభిషేకాలలో పాల్గొన్నారు. అర్చకులు అర్చకులు శేష వస్త్రాల సమర్పించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నరసయ్య, కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**సూర్య పెగడపల్లి**

ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ పెగడపల్లి మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి పేర్కొన్నారు. పెగడపల్లి, ఏడు మొటల పల్లి గ్రామాలలో తుఫాను ప్రభావంతో భారీగా కురిసిన వర్షాల కొనుగోలు కేంద్రాల్లోని తడిసిన వరి ధాన్యాన్ని మంగళవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాదరపు కర్ణాకర్ రావు, గాజుల గంగాధర్, కోరు కంటి రాజేశ్వరరావు, బొమ్మెన స్వామి, వెల్మ సత్యనారాయణ రెడ్డి, పలుమారు విజయ్ యాదవ్, ఇరవేణి రాజమల్లు, నాగుల రాజశేఖర్ గౌడ్, రాచకొండ ఆనంద్, కాశెట్టి వీరేశం, ముద్దం మల్లేశం, తోట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

బుధవారం 5 నవంబర్ 2025



# పట్టు పట్టి.. కొలువు కొట్టి..

**- మట్టిలో మాణిక్యం.. ఈ రైతు బిడ్డ - చదువుల్లో ఆణిముత్యం.. గ్రూప్- 1లో ఉద్యోగం -పెద్దపల్లి ట్రైని డిప్యూటీ కలెక్టర్ గా శిక్షణకు**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

సమాజ సేవ చేయాలనే తపన.. తల్లిదండ్రులు, తోబుట్టువుల ప్రోత్సాహం.. పట్టుదలతో పట్టు పట్టి కొలువు కొట్టిన ఓ రైతు బిడ్డ విజయ గాథ ఇది.. అనుకున్న లక్ష్యం చేరి చివరకు గ్రూప్-1లో ఉద్యోగం సాధించి.. శిక్షణలో భాగంగా కాల్వ శ్రీరాంపూర్ మండల తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బానావత్ వనజ కుటుంబ నేపథ్యం.. విద్యాభ్యాసం.. తన కెరీర్ పై పలు విషయాలను సూర్య దినపత్రికతో పంచుకున్నారు..

**-చిన్న కూతురు.. పెద్ద కొలువు..**

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బానావత్ వనజ,ఆ ఇంట్లో తమ తల్లిదండ్రులకు మూడవ కూతురు. తన సోదరి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కావడంతో ఆమె ప్రోత్సాహంతో పోటీ పరీక్షల్లో సత్తా చాటి గ్రూప్ - 1 ఉద్యోగం సాధించారు. రాత్రింబవళ్లు కష్టపడి పరీక్షల్లో 504.5 మార్కులతో,38 ర్యాంకు సాధించిన రైతు




కూతురు ఉద్యోగానికి అర్హత సాధించారు.

**- చిన్ననాటి నుంచే తపన..**

గ్రామీణ నేపథ్యం కలిగిన బానావత్ వనజ చిన్నప్పటి నుండి ప్రభుత్వ ఉన్నతమైన ఉద్యోగం సాధించాలనే తపన పట్టుదలతో తీవ్రంగా శ్రమించారు. పక్కా ప్రణాళికతో ముందుకెళ్లారు. సీనియర్ల సలహాలు, సూచనలు పాటించారు. ప్రభుత్వ కొలువు సాధించి కుటుంబ సభ్యుల, గురువుల, బంధువుల ఆశయాలను నెరవేర్చారు.

**- ఇంటి వద్దనే ప్రిపేరయ్యా..**

బానావత్ వనజ, ట్రైని డిప్యూటీ కలెక్టర్. అమ్మ నాన్న లలిత- దశరథ్ నాయక్. మా ఊరిలోనే ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుండి ఏడవ తరగతి వరకు చదివా. ఎనిమిది నుండి పదవ తరగతి వరకు దండేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చదివా. అనంతరం ఓపెన్ డిగ్రీ పూర్తి చేశా. ఓయూ బంజారా హిల్స్ లో ఎస్సీ స్టడీ సర్కిల్లో ఎంఏ పూర్తి చేశా. ఆ తర్వాత మూడు సంవత్సరాలు ఖాళీగా ఉన్నాను. ఇంటి వద్దనే ఉంటూ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్-1 ప్రిపేరై పరీక్ష రాశా. ఫలితాలలో ఉద్యోగం సాధించా. సమాజ సేవ చేయాలనే తపనతోనే కష్టపడి ఉద్యోగం సాధించా. లక్ష్యం ఏర్పరచుకుని రాత్రింబవళ్లు కష్టపడి సాధించాను. తల్లిదండ్రుల, గ్రామస్తుల, కుటుంబ సభ్యుల ప్రోత్సాహాన్ని ఎప్పటికీ మరిచిపోను..



## మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా పూర్తి చేయాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు .మంగళవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, ట్రైని డిప్యూటీ కలెక్టర్ వనజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని , సుల్తానాబాద్, గోదావరిఖని, ఓదెల, ధర్మారం, శ్రీరాంపూర్ లోని



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా, విద్యుత్ , పారిశుధ్య పనులు డిసెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రామగుండం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సివరేజి, సెప్టిక్ ట్యాంక్, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా మొదలగు మౌలిక వసతుల కల్పన పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని అన్నారు.5 ఇంక్లైన్ కాలనీ లో అసంపూర్ణంగా వివిధ దశల్లో వున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులు నిర్మించుకునేలా అలాట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పిడి హౌసింగ్ రాజేశ్వర్ రావు, ఆర్ అండ్ బి ఇ ఇ బావ్ సింగ్ ,రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**- ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేసేలా కార్యదర్శులు పనిచేయాలని ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్ అన్నారు. మండలం లోని అప్పన్నపేట లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మంగళవారం ఎంపి డివో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఇళ్ల నిర్మాణాల స్టేజ్ ఫోటో అప్లోడ్ చేయాలని, పూర్తి చేసిన వారికి బిల్లులు సకాలంలో వస్తాయని అన్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీలత ఉన్నారు.

## ప్రభుత్వ పశువైద్యం అందదు...ప్రైవేట్ గా మందులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ లో పశువుల వైద్యం సరిగ్గా, అందక ప్రభుత్వ వైద్యాధికారి సరిగ్గా అందుబాటులో లేక, కంఫాం దర్ తనకు తెలియదంటే...మేత తినకు ఒడా జ్వరంతో ఉన్న ఆవును పట్టుకొని రైతు సుద్దాల కృష్ణమూర్తి ప్రభుత్వ పశు వైద్య కేంద్రం వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. దీంతో ప్రైవేట్ గా మందులు కొనుకున్నాడు.

**పివిరావు, సూర్య, సెంటినరీ కాలనీ**

## చిట్టాకు జీఎంగా పదోన్నతి... అధికారుల ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3 ఏరియా లోని ఓసీపీ-2 ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ, కార్పొరేట్ ఆర్ అండ్ డి విభాగం జనరల్ మేనేజర్ కార్యాలయానికి పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న చిట్టా వెంకట రమణ శర్మ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, వివిధ విభాగాల అధిపతులు మంగళవారం జీఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఆయనకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటు జియం మొలుమూరి.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జంగేటి రాజశేఖర్, ప్రవీణ్ వి పాంటింగ్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు, జనార్ధనరెడ్డి, పార్థిరెడ్డి రాజారెడ్డి, మురళీకృష్ణ, రాజేంద్ర కుమార్, సి.జె.సురేఖ, సుదర్శనం, కనవేన ఐలయ్య, రాజేశ్వరి,ఎం.డీ. షబ్బీరుద్దీన్, ఉదయ భాస్కర్, చంద్ర శేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ డిప్యూటీ కలెక్టర్ పర్యటన

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం తహసిల్దార్ కార్యాలయంలో అదనపు శిక్షణ కలెక్టర్ బి వనజ మంగళవారం శిక్షణలో భాగంగా తహాసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు ను పలు రెవెన్యూ శాఖ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్దంపేటలో భూ సమస్యపై క్షేత్రస్థాయిలో స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా శిక్షణలో భాగంగా రెవెన్యూ పనులు, విధులను, రిజిస్ట్రేషన్ ప్రక్రియ లను పరిశీలించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ, సీలింగ్ భూముల పరిశీలన, రికార్డుల పరిశీలన ,సాధారణ పరిపాలన తదితర విషయాలను తాహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ గర్రెపల్లి శంకర్, ఆర్ ఐ వజాహత్ హోలీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని , విద్యార్థులకు ఐడి కార్డులు, బెల్టులు అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం చందనాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని ,విద్యార్థులకు ఐడి కార్డ్స్, బెల్టులు చందనాపూర్ గ్రామ దాత, ఆర్. ఎం.పి రాగంబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల విద్యాధికారి కొమురయ్య చేతుల మీదుగా అందించారు. రూ.5 వేలు విలువ గల కార్డులను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.శ్రీనివాస్, చందనాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, ఎలువాక ఓదెలు, సాగర్ రావు, పాఠశాల ఉపాధ్యాయురాలు మాణిక్యమ్మ, మైథిలి, మమత, ఇన్స్ట్రక్టర్ ఆశ్రిత, పాల్గొన్నారు.

## ప్రతిభా పోటీలలో జిల్లాస్థాయికి విద్యార్థుల ఎంపిక

**సూర్య, ధర్మారం**



టీ - శాట్, తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళ వారం నాడు ప్రతిభ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో ఉపన్యాస విభాగంలో ఎస్. సునంద శ్రీ జెడ్పిహెచ్ఎస్ కొత్తూరు, వ్యాసరచన విభా గంలో పి. జశ్విత జడ్పిహెచ్ఎస్ నంది మేడారం, క్విజ్ లో కేవీఎం. సుభాషిణి జెడ్పిహెచ్ఎస్ ధర్మారం విద్యార్థులు మొదటి స్థానాన్ని సాధించా రు. ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధిం చారు. మండల స్థాయిలో విజేతలైన విద్యార్థులకు మండల విద్యాధికారి పి. ప్రభాకర్ గారు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ. శీల, ఉపాధ్యాయులు భాస్కర్, శర్మ, అంజయ్య, శ్రీధర్ రెడ్డి, దేవరాజ్, శేషగిరిరావు, సంతోషమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

**సూర్య - సుల్తానాబాద్**




జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపిక య్యారు. తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బేస్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో జగిత్యాల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బేస్బాల్ పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ స్కూల్ పదవ తరగతి విద్యార్థి సాయి గణేష్, 9వ తరగతి విద్యార్థి ఎస్ సాత్విక్ లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు మహారాష్ట్ర షిరిడి లో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ,సతీష్,మమత విద్యార్థులు పాల్గొన్నారు.

# మా కాలనీ సమస్యలు ఎప్పటికి తీరుస్తారు...!?

## - బుడగ జంగాల కాలనీ వాసుల ర్యాలీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపాలిటీలో అత్యంత దయనీయమైన పరిస్థితిలో బుడగ జంగం కాలనీ వాసులు జీవిస్తున్నారని, ఆ కాలనీ సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారని కాలనీ వాసులు కోరుతున్నారు. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ పరిదిలోని బేడ బుడగ జంగాల కాలనీవాసులు తమ కాలనీ సమస్యలు పరిష్కరించాలని మున్సిపాలిటీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు మాట్లాడుతూ బేడ బుడగ జంగాల కాలనీ అభివృద్ధిపై దశాబ్దాలుగా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. గత 40 ఏళ్లుగా కాలనీ అభివృద్ధికి నోచుకోలేదని, కేవలం ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ఆ తర్వాత మర్చిపోతున్నారని ఆయన అన్నారు. తమ ప్రాంతంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మిషన్ భగీరథ పైప్‌లైన్లు, వీధి లైట్లు లేకపోవడంతో వర్షాకాలంలో మురికి నీరు నిలిచిపోయి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను స్థానిక నాయకులు, అధికారులు, కలెక్టర్ల దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని ఆయన అన్నారు. నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని, కాలనీలో తక్షణమే సిసి రోడ్లు,డ్రైనేజీ, వీధి లైట్లు, స్మశాన వాటిక, కమ్యూనిటి హాల్ నిర్మించాలని, మున్సిపాలిటీకి మంజూరైన రూ.15 కోట్ల నిధుల నుండి తమ కాలనీ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, అభివృద్ధి ఉన్న చోటనే కాకుండా, అభివృద్ధి లేని ప్రాంతాలనూ డెవలప్ చేయాలని ఆయన అన్నారు. తమ సమస్యలను పరిష్కరించని పక్షంలో త్వరలో కాలనీవాసులతో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బేడ బుడగ జంగం కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలతో భవిష్యత్తు అంధకారం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



బాల్య వివాహాల వల్ల వారి భవిష్యత్తు అంధకారం అవుతుందని జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ మాడుగుల రమేష్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహాలు, బాలల హక్కులపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బాల్య వివాహాలు చేయడం అనేది బాలల భవిష్యత్తును నాశనం చేస్తుందని, చదువుకునే బాలికలకు తెలిసి తెలియని వయసులో వివాహాలు చేయడం వల్ల శారీరక, మానసిక ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. దీంతో వారు ఎంచుకున్న గమ్యాన్ని చేరుకోలేక అనేక అవకాశాలు వివాహాలు జరగడం వల్ల కోల్పోతారని అన్నారు. ఎక్కడైనా, ఎవరైనా బాల్యవివాహాలు జరిపే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ - 1098 కు, చైల్డ్ హెల్ప్ డెస్క్ - 9490881098 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, బాల్య వివాహాలు జరిపించిన, ప్రోత్సహించినా వారికి చట్ట ప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా లేదా రెండు విధించబడి జరిమానా విధించబడుతుందని అన్నారు. పిల్లలకి పెద్దవాళ్లగానే అనేక రకాల హక్కులు ఉన్నాయని అన్నారు. వారి హక్కులను సద్వినియోగం చేసుకునే విధంగా సమాజంలో పెద్దలందరూ బాధ్యతగా ఉండాలన్నారు. వారి హక్కులకు ఎక్కడ భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకునే బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెడ్ మాస్టర్ రాంప్రసాద్, ఉపాధ్యాయులు పుష్పలత, ఉమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతును దెబ్బతీసిన అకాల వర్షం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



రైతన్నకు అకాల వర్షాలు దెబ్బ మీద దెబ్బతీ స్తున్నాయి. ఇటీవల మొంథా తుఫాను తాకి డికి అతలాకుతలమైన రైతులు ఇప్పుడిప్పుడే ఆ నష్టాలు మర్చిపోతున్న తరుణంలో మంగళవారం ఉదయం కురిసిన అకాల వర్షం రైతులను మరింత దెబ్బతీసింది. హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి, వెంకట్రావుపల్లి, పోతిరెడ్డి పేట తదితర గ్రామాలతో కోసిన వరి ధాన్యాన్ని ఆరబోసిన క్రమంలో మంగళవారం ఉదయం కురిసిన అకాల వర్షంతో వరి ధాన్యం కొట్టుకొని పోయింది. రైతుల కళ్ళముందే ధాన్యం వర్షపు నీటికి కొట్టుకొని పోతుండడంతో వారి దుఃఖానికి అంతే లేదు. ఆరుగాలం కష్టపడి వరి కోతకు వచ్చిన తర్వాత ధాన్యం ఆరబోసిన సమయంలో వర్షపు నీటికి కొట్టుకుపోవడం రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఎన్నో బాధలు, కష్టాలు పడి పంట పండిస్తే చివరి నిమిషంలో పూర్తిగా అక్కరకు రాకుండా పోవడం పట్ల రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. పంటల బీమా పథకం లేకపోవడం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తమను ఎలాగైనా ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## ముడి సరుకుల సరఫరాకు దరఖాస్తు సమర్పించండి

**- రామగుండం ఐటిఐ ప్రిన్సిపాల్ సురేందర్**

**సూర్య-గోదావరిఖని**

రామగుండంలోని ఐటిఐలో వివిధ ట్రేడ్స్ నిర్వహణకు అవసరమై ముడి సరుకుల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలని రామగుండం ఐటిఐ ప్రిన్సిపాల్ ఈ. సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ముడి సరుకులు రూ.6.48లక్షలతో కొనుగోలు చేయడానికి నిర్ణయించామని, 196 అంశాలకు సంబంధించిన ముడి సరుకులు ఒకే ప్యాకేజీలో సరఫరా చేసేందుకు ఆసక్తిగల సంస్థల నుంచి కొటేషన్ దరఖాస్తు ద్వారా ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల సరఫరాదారులు తమ కొటేషన్‌లు అందజేయాలని, ఇతర వివరాలకు రామగుండం ఐటిఐ ప్రిన్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎంపీడీవో దంపతులు

**సూర్య రామడుగు**



కాటికి కాలు సాచే వయసులో ఉన్న వృద్ధ తల్లిదండ్రులను కన్న కొడుకులే ఆలనా పాలన చూసుకోకుండా ఇంటి నుండి బయటకు నెట్టి వేస్తున్న ప్రస్తుత సమాజంలో ఏ సంబంధం లేని మనసున్న మారాజులు అనాథ వృద్ధులకు ఉచితంగా దానం చేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. వివరాలలోకి వెళితే రామడుగు మండలంవెలిచాల గ్రామంలో స్పందన అనాథ వృద్ధులఆశ్రమంలో సుమారు 30 మంది అనాథ వృద్ధులు ఉన్నారు. మంగళవారం కరీంనగర్ ఎంపీడీవో మెరుగు శ్రీధర్ దంపతులు స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమంలో ఆశ్రయాన్ని పొందుతున్న 30 మంది అనాథ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మెరుగు శ్రీధర్ దంపతులు మాట్లాడుతూ తాము సంపాదించిన దాంట్లో నుండి ఎంతో కొంత వస్తు ధనా రూపంలో అనాథలకు దానం చేసినప్పుడే పుణ్యం లభిస్తుందని అన్నారు. ఇలాంటి అనాథలకు మన వంతుగా సాయం చేయాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాకులు మంచికట్ల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో సేవ చేసేందుకు ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ ఉచితంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నందుకు మనము అభినందించాల్సిందే.

## కొండాపూర్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో తాటిపెల్లి గ్రామం నుండి వడ్ల లోడ్‌తో వస్తున్న కుబోటో ట్రాక్టర్ ఎదురుగా వస్తున్న ఆటో ఎదురెదురుగా ఢీకొట్టుకోవడంతో ఆటో నడుపుతున్న డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు, స్థానికుల సహకారంతో ఆటోలో చిక్కుకుపోయిన డ్రైవర్‌ను బయటకు తీసి అంబులెన్స్ సహకారంతో చికిత్స నిమిత్తం జగిత్యాలలోని ప్రధాన ఆసుపత్రికి తరలించారు. కాగా ఆటో నడుపుతున్న వ్యక్తి స్థానిక కొండాపూర్ గ్రామ నివాసి అనుమల గంగాధర్‌గా తెలిసింది.

## అల్ఫోర్స్‌లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో దేవతమూర్తుల వేషధారణలలో చిన్నారులు ప్రత్యేకంగా అలంకరణలో కార్తీక పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఆతికం రాజశేఖర్ గౌడ్ కుటుంబానికి పరామర్శ

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ తండ్రి అతికం రాములు గౌడ్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని కరీంనగర్ లోని సీతారాంపూర్ లో గల స్వగృహంలో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాపూరావు పరామర్శించి వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కారోబార్‌కు కన్నీటి వీడ్కోలు

**సూర్య, వీణవంక**



గత 25 సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్న వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామా నికి చెందిన రాపర్తి శ్రీనివాస్ గౌడ్ సోమవారం గుండె పోటుతో మృతి చెందారు. అతని అంతక్రియలు మంగళవారం తన స్వగ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కారోబార్ సంఘం నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు అంత్యక్రియల్లో పాల్గొని కన్నీటి వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ...అతను గత 25 సంవత్సరాల నుండి ఈ గ్రామానికి, గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని, ఇలాంటి వ్యక్తిని కోల్పోవడం దురదృష్టకరమని వారు అన్నారు.

## ఘనంగా ముందస్తు కార్తీక పౌర్ణమి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్‌లో ముందస్తు కార్తీక పౌర్ణమి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో విద్యార్థులు దీపాలు వెలిగించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వేణు మాధవ్ మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సాంస్కృతి, సాంప్రదాయాలు, పండగ యొక్క విశిష్టత తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో వరి పంటలను పరిశీలించిన అధికారులు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలో తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలు పంటలపై తీవ్ర ప్రభావం చూపగా వరి పంటలు నీట మునిగి నేలవాలడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం అధికారులు క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఏఈఓలు పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం సూచించిన విధంగా రైతు భరోసా యాప్‌లో వివరాలు నమోదు చేస్తోందని పేర్కొన్నారు. పంట నష్ట వివరాల నమోదులో రైతులు అధికారులకు సహకరించాలని వెంకటేష్ కోరారు. పంట నష్టంపై ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.

# అడుగు అడుగుకో గుంత... మరి తీరేదెప్పుడో చింత?

## - రామడుగు బ్రిడ్జిపై ప్రయాణికుల నరకయాతన - పట్టించుకోని సంబంధిత అధికారులు

**సూర్య రామడుగు**

అది కరీంనగర్ నుండి గోపాల్‌రావు పేట వయా జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంవరకు ఉన్న ప్రధాన రహదారి. ఈ రహదారిపై ప్రతి రోజు వేలాది వాహనాలు కార్లు ద్విచక్ర వాహనాలు బస్సులలో అటు జిల్లా కేంద్రానికి ఇటు మండల కేంద్రాలకు వేలాదిమంది ప్రతినిత్యం ప్రయాణిస్తుంటారు. కాగా గత ఏడాది భారీ వర్షాలకు రామడుగు మండల కేంద్రంలోని వాగు పై ఉన్న దశాబ్దాల క్రితం నిర్మించిన రోడ్డు డ్యామ్ బ్రిడ్జి తెగిపోయింది. దీంతో ఆ సమయంలో సుమారు ఒక నెలపాటు ఈ రహదారి బంద్ అయింది. కాగా పాత బ్రిడ్జి పక్కనే అప్పటికే నూతన బ్రిడ్జి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించారు. కానీ బ్రిడ్జికి ఇరు



పక్కల రైతులకు చెందిన వ్యవసాయ పట్టా భూమి ఉండడంతో ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకపోవడంతో రోడ్డు నిర్మాణం ఆగిపోయింది. ఈ నేపథ్యంలో నూతన బ్రిడ్జికి ఇరు పక్కల ఉన్న భూ నిర్వాసితుల బాధితులను అప్పటికప్పుడు స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పిలిపించుకొని భూ నష్టపరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. తదనంతరం బ్రిడ్జికి ఇరువైపులా మట్టిని పోసి వేగవంతంగా రోడ్డు వేసి నూతన బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మించి ఏడాది గడిచిపోయినప్పటికీ నేటికీ పరిహారం ఇవ్వడం లేదని ఇద్దరు భూనిర్వాసితులు కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న తమకు మాత్రం పరిహారం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా బ్రిడ్జికి ఇరుపక్కల పోసిన మట్టి భారీ వర్షాలు పడిన నేపథ్యంలోఅడుగు అడుగుకో గుంత ఏర్పడడంతో ఈ రహదారిపై ప్రయాణించే ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తూ ప్రతినిత్యం ప్రమాదాలుజరుగుతూ గాయాలపాలవుతున్నారు. మరి ఇప్పటికైనా గుంతలను చదును చేసి ప్రయాణికుల సమస్య తీర్చాలని వాహనదారులు ఉద్యోగులు వ్యాపారులు మూడు మండలాల ప్రజలు వేడుకుంటున్నారు.

# అంతర్జాతీయ స్థాయి రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో పారమిత విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్**

స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి రాచమల్ల ఆద్య, 8వ తరగతి చదువుతున్న గాదం సుధీక్ష ఇటీవల రీడ్ ఇండియా వారి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహించే రీడ్ ఇండియా సెలబ్రేషన్ అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొని రెండవ రౌండ్‌కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజి తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యార్థులలో పుస్తక పఠనం పై ఆసక్తి కలిగించి విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశ్యంతో రీడ్ ఇండియా



సంస్థ ఆధ్వర్యంలో చదువు.. ఆలోచించు.. స్పందించు.. అనే లక్ష్యంతో పోటీలను నిర్వహిస్తున్నారు. దేశ వ్యాప్తంగా ఎంపిక కాబడిన మొదటి 91 విజేతలలో పారమిత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఉండడం జిల్లాకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు బాలాజీ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరచిన విద్యార్థులను పాఠశాల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు,పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, వి.యు.ఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, సమన్వయ కర్త శ్రీనాథ్,గైడ్ టీచర్ చంద్రసేన, ఉపాధ్యాయులు అభినందించారు.

# వర్షానికి కూలిన పాత రేకుల ఇల్లు

**- ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతున్న కుటుంబం**

**- కుటుంబాన్ని కమ్యూనిటీ హాల్‌కు తరలించిన పంచాయతీ కార్యదర్శి**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందింన మంద సునీత కుటుంబం పాత రేకుల ఇంటిలో నివాసం ఉంటున్నారు. బారీ వర్షాలకు రేకులు మొత్తం కొట్టుకొని పోయినాయి.



వుండడానికి చోటు లేని దీన పరిస్థితిలో అందులోనే నివసిస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక పంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్ కుమార్ కుటుంబాన్ని కలిసి వర్షాలకు కూలిపోయే దశలో వున్న ఇండ్లలో ఉండకూడదని స్థానిక కమ్యూనిటీ హాల్ అధ్యక్షులు బోయినీ అశోక్‌తో మాట్లాడి మంద సునీత కుటుంబాన్ని స్థానిక కమ్యూనిటీ హాల్‌కు తరలించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి మంద సునీత కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం అందించి ఆ పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని అధికారులను కోరుకున్నారు.

# పోక్సో చట్టం అమలులో పాఠశాలల పాత్ర కీలకం

**- సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్**

**సూర్య కరీంనగర్**




పిల్లలను లైంగిక నేరాల నుండి రక్షించే పోక్సో చట్టం అమలులో పాఠశాలల పాత్ర అత్యంత కీలకమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్ అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో విద్యాశాఖ, న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఫిర్యాదుల గోప్యత, బాధితులకు న్యాయ సహాయం, సైబర్ క్రైమ్ నియంత్రణలో పాఠశాలల బాధ్యతపై ఆయన సూచనలు చేశారు. ప్రతి పాఠశాలలో భయరహిత ఫిర్యాదు వ్యవస్థ ఏర్పాటు చేయాలని, అవసరమైతే టోల్‌ఫ్రీ నంబర్ 15100 ద్వారా ఉచిత న్యాయసహాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈఓ శ్రీరాం మొండయ్య, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మహేష్ తణుకు, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి స్కూల్‌లో యోగా శిక్షణ నిర్వహించాలి

**సూర్య కరీంనగర్**

ప్రాథమిక స్థాయి నుండి యోగ పట్ల అవగాహన కల్పిస్తూ, శిక్షణనిచ్చేందుకు రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో యోగా



కోచ్‌లను నియామించాలని తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ మంగళవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అడ్వైజర్ ఏపీ జితేందర్ రెడ్డిని కోరారు.గత నెలలో పీఎం శ్రీ పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో మాత్రమే యోగా కోచ్‌ల నియామకానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాల అన్నింటిలో యోగా కోచ్‌ల నియామకం చేయాలని కోరారు. యోగాతో ఫిజికల్ ఫిట్నెస్‌తో పాటుగా మానసిక ఉల్లాసం,సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, బాల్య దశ నుండి యోగా శిక్షణ తప్పనిసరి వివరించారు.ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి స్పందిస్తూ యోగా యొక్క ప్రాధాన్యత ఆవశ్యకతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి అమలు దిశగా ప్రయత్నించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర యోగా అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఎన్.రెడ్డి, యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు జాల మనోహర్ కుమార్,తెలంగాణ యోగా అసోసియేషన్ ఇన్చార్జి కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి,కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శి గుంటి రామకృష్ణ తదితరులు జితేందర్ రెడ్డిని కలిశారు.

# జాతీయ రహదారి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి

**- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిజెపి దుర్గం మారుతి**

**సూర్య కొత్తపల్లి**

కరీంనగర్ నుండి జగిత్యాలకు వెళ్ళు జాతీయ రహదారి చింతకుంట బైపాస్ రోడ్డు మరమ్మత్తులు లేక గుంతలమయం అయిందని తక్షణమే



దానిని బాగు చేయాలని బిజెపి ఎస్సీ ఎస్టీ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దుర్గం మారుతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు యొక్క దుస్థితిని తెలుపుతూ వారు రోడ్డును చూపిస్తూ విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బిసిలను అన్యాయం చేస్తున్న మూడు పార్టీలు

**- తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన జేఏసి నాయకులు**

**సూర్య, వీణవంక**

బిసిల పట్ల మూడు పార్టీలు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు బిసి రిజర్వేషన్లపై చిన్న చూపు చూస్తున్నాయని జేఏసి నాయకులు అన్నారు. ఇకపై అలాగే కొనసాగితే రానున్న రోజుల్లో మూడు పార్టీలకు తగిన గుణపాఠం చెబుతూ, గ్రామ గ్రామన అడ్డుకుంటామని హెచ్చరించారు. మంగళవారం బిసిలకు 42 శాతం కల్పించాలని రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మండల తహశీల్దార్‌కి రిప్రజెంటేషన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి మండల నాయకులు సదానందం మాట్లాడుతూ రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ఈ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, అలాగే 42 శాతం రిజర్వేషన్లలో 30 వర్గీకరణ చేయాలని అన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో ప్రభుత్వం బిసి సబ్ ప్లాన్ నిధులను బిసి విద్యా, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కోసం తక్షణమే 40 వేల కోట్లు కేటాయించి ఖర్చు చేయాలని, ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసి నాయకులు బుచ్చన్న గౌడ్, శ్రీనివాస్ యాదవ్, సదానందం, రవి, రమేష్, వినయ్, అనిల్, లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**NOTICE**

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE AT: KARIMANGAR.**

**I.A.NO. 250 OF 2025 AND I.A.NO. 251 OF 2025 IN O.S.NO.374 OF 2025**

BETWEEN:-

**Dulam Janardhan.**

AND

...Petitioner/Plaintiff

**Dulam Satyanarayana and others.**

... Respondents/Defendants

TO

**R10] Dulam Kanakalaxmi, W/o. Late Satyanarayana, Age: 65yrs., Occp: Housewife,**

**R11] Dulam Prasad, S/o. Late Satyanarana, Age: 48yrs., Occp: Pvt. Employee**

**R12] Dulam Shekar, S/o. Late Satyanarayana, Age: 48yrs., Occp: Pvt Employee,**

**R13] Dulam Pradeep, S/o. Late Satyanarayana, Age:43 yrs., Occp: Pvt. Employee,**

**R14] Dulam @ Akula Kavitha, W/o. Akula Prabhakar (D/o. Late Satyanarayana) Age: 40yrs., Occp: Housewife,**

**All are resident of Velichala (v), Ramadugu Mandal, Karimnagar Dist.**

The above named Petitioner/Plaintiff has filed the above Petitions vide **I.A.No. 250/25 and 251/25** to brought the legal heirs of Defendant No.1., i.e., you the above named Respondents No.10 to 14 in above petitions as Defendants No.10 to 14 in main suit and the same is posted on **27-11-2025 at 10.30 A.M.,** for appearance of the above named proposed Respondents No.10 to 14 either in person or through your Counsel before the Hon'ble Court and to answer the claim.

Therefore, you the above named Respondents No.10 to 14 hereby informed to appear before the said Hon'ble Court on the date and time mentioned above. In default your appearance the matter will be heard and determined in your absence.

// BY ORDER OF THE COURT//

**Sd/-Damara Naga Raju,**
**Advocate, H.No. 5-4-295, Kapuwada,**
**KARIMNAGAR-505 001**
**Cell: 9440145945**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# ఎమ్మెల్యే గంగులను కలిసిన ది కరీంనగర్ సహాకార అర్బన్ బ్యాంక్ చైర్మెన్, పాలకవర్గ సభ్యులు

**సూర్య కరీంనగర్**

ది కరీంనగర్ సహాకార అర్బన్ బ్యాంక్ చైర్మెన్, పాలకవర్గ సభ్యులు మాజీమంత్రి



కరీంనగర్ ఎమ్మెల్యే గంగులను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ కర్ర రాజశేఖర్‌తో పాటు సభ్యులకు శాలువ కప్పి సత్కరించి వారిని ఎమ్మెల్యే అభినందించారు. బ్యాంకు అభివృద్ధితో పాటు ఖాతాదారులకు మంచి సేవలను అందించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు అర్బన్ బ్యాంక్ చైర్మెన్ కర్ర రాజశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా ముందస్తు కార్తిక పౌర్ణమి వేడుకలు

**సూర్య కరీంనగర్**

కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ముందస్తు కార్తిక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దీపారాధనతో ప్రారంభించి ప్రసంగించారు. కార్తీక మాసం పవిత్రమాసమై పూజలు, వ్రతాలు పాప విమోచనతో పాటు శ్రేయస్సు, ఆయురారోగ్యాలు ప్రసాదిస్తాయని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రమణీయం... కమనీయం...

## - శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వామి కళ్యాణం

## - పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ఆలయ కమిటీ చైర్మన్ కొమిరె శంకర్

## - కళ్యాణాన్ని తిలకించేందుకు తరలివచ్చిన భక్తజనం

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతం పై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం భక్తుల గోవింద నామస్మరణల మధ్య మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం నుంచే ఆలయ పరిసరాలు కోళాహలంగా మారాయి. వేకువజామున అర్చకులు స్వామి వారికి సుప్రభాత సేవా మేళ తాళల మధ్య కాకడ హారతి, అభిషేకము, హారతి జరిపించారు. స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను ఆలయకమిటీ చైర్మన్ కొమురె మంజుల-శంకర్ దంపతులు స్వామి వారికి సమర్పించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ప్రధానార్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఉత్సవమూర్తుల విగ్రహాలను ఉంచి వారికి మంగళస్నానాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం 6గంటల 15 నిమిషాలకు అశ్విని నక్షత్ర యుక్త గోధూళికా సుముహూర్తమున స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. రెండు గంటల పాటు కళ్యాణం వేడుకులు అత్యంత వైభవంగా సాగింది. రుద్రంగి గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారి కళ్యా



ణోత్సవంను కనులారా తిలకించి పరవశించి పోయారు. వచ్చిన భక్తులు స్వామివారికి కట్న కానుకలు, ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి కోవెల వద్ద బుధవారం నాడు తిరునాళ్ళ (జాతర)కు వచ్చే భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహిస్తున్నామని, భక్తులు పెద్ద సంఖ్యలో రానున్న క్రమంలో వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నమని ఆలయ కమిటీ చైర్మన్ కొమురె శంకర్ తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ శంకర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కృప కటాక్షాలు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆ దేవదేవుని వేడుకున్నానన్నారు. కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తుల కొరకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ, విప్ ఆది శ్రీనివాస్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మూడు రోజులు సాగే జాతర మహోత్సవానికి ప్రభుత్వ తరఫున అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు సీఐ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సామ మోహన్ రెడ్డి, ఎర్రం గంగా నర్సయ్య, బైరి గంగ మల్లయ్య, మాడిశెట్టి అభిలాష్, గండి నారాయణ, కేసిరెడ్డి నర్సారెడ్డి, పల్లి గంగాధర్, తర్రగ లింగం, బండారి నర్సయ్య, మోతే నర్సయ్య, చెలుకల శ్రీకాంత్, పూదరి మహిపాల్, ప్రజాప్రతినిధులు దర్శించుకొని స్వామి వారి ఆశీస్సులు ఎళ్ల వేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు దాసరి గంగరాజం, గండి అశోక్, పాల నర్సయ్య, శ్రీనివాస్, శంకరయ్య, ఆర్మూర్ నర్సయ్య, ఆకుల వెంకటి, పండు గంగాధర్ తో పాటు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కళ్యాణం సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.







# గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈనెల 7న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీసు, వైద్య, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటనలో ప్రోటోకాల్ పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు కార్యక్రమాలకు సమయ పాలన పాటించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను మెడికల్ టీం, 108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్అండ్ బీ అధికారులు చూడాలని, తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటి ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి పలు సూచనలు చేశారు. యూనివర్సిటీలో పూర్తిస్థాయిలో భద్రత ఉంటుందని.. ఐడెంటిటీ కార్డులు ఉన్నవారిని మాత్రమేలోనికి అనుమతి ఇస్తామని..గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరఫున సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే వారి పేర్ల జాబితాను ముందే సమర్పించాలన్నారు. యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 7న ఉదయం శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా గవర్నర్ పాల్గొంటారన్నారు. ఉదయం 10 గంటల వరకు చేరుకుంటారన్నారు. మరో అతిథి ప్రొఫెసర్ బీ.జే రావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు గోల్డ్ మెడల్, పీహెచ్‌డీ పట్టాలు ప్రదానం చేస్తారన్నారు. అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటుందన్నారు. పలు కార్యక్రమాల అనంతరం సెమినార్ హాల్ ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిసిపి వెంకటరామిరెడ్డి, ఏసీపీలు పోలీసు, వైద్య, విద్య, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రితో అవార్డు అందుకున్న అల్లాడి ప్రభాకర్

**సూర్య మెట్‌పల్లి**

పట్టణానికి చెందిన అల్లాడి ప్రభాకర్ ఇన్ క్లోజివ్ హెల్త్ కేర్ యాక్సిబిలిటీలో కేంద్ర మంత్రి చేతుల మీదుగా విన్నర్ అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలో ఫర్ బెస్ ఇండియా, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ భాగస్వామ్యంతో నిర్వహించిన అవార్డు ఫంక్షన్ కార్యక్రమంలో కేంద్ర భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ




ప్రభాకర్‌కు అవార్డును అందజేశారు.

## స్పందించిన సింగరేణి...కారిడార్ రోడ్డు కు మరమ్మత్తులు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సెంటినరీ కాలనీ-8వ కాలనీ మధ్య కారిడార్ రోడ్డు మరమ్మత్తులను ఆర్జీ-3 యాజమాన్యం ప్రారంభించింది. సెంటినరీ కాలనీ-గోదావరిఖని కారిడార్ రోడ్డు "రాత" మారేదెన్నడు!..10 ఏళ్లుగా పట్టించుకోని సింగరేణి తల్లి...ప్రయాణికులకు, కార్మికులకు ప్రతిరోజు "నరకమే" అనే సూర్య కథనంకు జీఎం నరేంద్ర సుధాకరరావు స్పందించారు. జేఎన్టీయూ-సోలార్ మధ్యలో చెడిపోయిన రోడ్డును జీఎం నరేంద్ర సుధాకరరావు ఆదేశాలతో సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేస్తున్నారు.

## బస్సు, ట్రాక్టర్ ఢీ

**- 20 మందికి గాయాలు**

**సూర్య తిమ్మాపూర్**





కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ శివారులో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో టీఎస్ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో సహా 20 మంది గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే మెట్పల్లి డిపోకు చెందిన టీఎస్ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు మంగళవారం ఉదయం 4.45 గంటలకు జాతీయ రహదారిపై వేగంగా వెళ్తూ, కరీంనగర్ వైపు ప్రయాణిస్తున్న బియ్యం లోడుతో ఉన్న ట్రాక్టర్ వెనుకభాగాన్ని ఢీకొట్టింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న 20 మంది ప్రయాణికులు, ట్రాక్టర్ డ్రైవర్ గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం తీవ్రత దృష్ట్యా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎల్.ఎం.డి కాలనీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## 3 రోజుల పాటు సిసిఐ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాబోయే 3 రోజుల పాటు జిల్లాలోని మార్కెట్ యార్డు లు, సీసీ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. సీసీఐ విధించిన నిబం ధనలో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 విధానం, పక్క జిల్లాల రైతులను అనుమ తించడం,పత్తి రైతు ఎకరానికి 7 క్వింటాలు అమ్ముకునే వీలు కల్పించడం విషయంలో సీసీఐ వారు కఠినంగా ఉన్నందున వెంటనే ఈ విషయంలో వెసులుబాటు కల్పించేంత వరకు పత్తి కొనుగోలు నిలిపేస్తున్నామని జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ వారు ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ అంశా లను రైతులు గమనించి రాబోయే మూడు రోజుల వరకు పత్తిని మార్కెట్ యార్డ్ తీసుకు రాకూడదని, తదుపరి కొనుగోలు తేదీలను మరల ప్రకటిం చడం జరుగుతుందని అన్నారు. మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి కాటన్ మార్కెట్ కమిటీ కార్యదర్శులు, పోలీస్ శాఖ,రవాణా శాఖ,అగ్ని మాపక శాఖ, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు ఉన్నారు.

## పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలోని పత్తి రైతులు తమ పంటను విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లులు సమ్మె ప్రారంభిస్తున్నారనే తెలియజేసిన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మార్కెటింగ్, సీసీఐ, పోలీస్ ఇతర శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిన్నింగ్ మిల్లుల సమ్మెతో రైతులందరూ ఇబ్బంది పడే అవకాశం ఉందని, మిల్లుల యజమానులు సమ్మెను విరమించుకోవాలని సూచించారు. సమ్మె కారణంగా, రైతులెవరికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయ, సిసిఐ అధికారులను ఆమె ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళ్లు పక్కాగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీ చంద్రయ్య, మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సీసీఐ సీపీఓ రఘురామ్, అగ్నిమాపక శాఖ, రవాణా శాఖ అధికారులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల సంఘంలో చలనం...?

## -పి.ఆర్.పి పై ఆందోళనకు సిద్ధం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో అధికారుల హక్కు అయిన పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్(పి.ఆర్.పి) పై అధికారుల సంఘంలో చలనం వచ్చినట్లు తెలిసింది. గత కొన్ని నెలలుగా పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్(పి.ఆర్.పి) పై దినపత్రికలలో, సోషల్ మీడియాలో కథనాలు రావడం జరిగింది. 27.10.2025న సిఏంఓఏఐ సింగరేణి బ్రాంచ్ తరుపున సిఅండ్ ఎండి నూనావత్ బలరాం నాయక్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని కలిసి అధికారులకు చెల్లించవలసిన పి.ఆర్.పి ను తక్షణం విడుదల చేయవలసిందిగా కోరడం జరిగింది. అయితే ఇప్పటివరకు ఈ అంశంలో ఏ విధమైన పురోగతి కనిపించలేదు. దీంతో అధికారుల సంఘం తరపున తదుపరి నిరసన కార్యక్రమాలు రిలే నిరాహార దీక్షలు, వర్క్ టు


సూర్య
12 Jun 2025 - Page 8

సింగరేణి అధికారుల 'ప్రతిభ' కు పట్టం ఎప్పుడు?

-పి.ఆర్.పి ఇవ్వడానికి ఇంత జాప్యం ఎందుకు! -అంతర్గతంగా మదన పడుతున్న 'అధికారులు'

సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థ కోసం అహర్నిశలు శ్రమించే అధికారులు పర్ఫామెన్స్ రిలేటడ్ పే (పి.ఆర్.పి) డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు. కార్మికుల వేతన ఒప్పందం ఐదు సంవత్సరాలకు ఒకసారి కాగా, అధికారుల వేతన ఒప్పందం 10 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. డీ.ఏ బేసిక్ లో 50 శాతం అదనంగా కలిపితే, మిగతా అలవెన్సులు పెరుగుతాయని ఉద్దేశంతో 2007 లో ప్రతిభ ఆధారిత జీతం (పి.ఆర్.పి) ను అమలు చేశారు. పి.ఆర్.పి యజమాన్యం, కేంద్ర ప్రభుత్వం మధ్య కోల్ ఇండియాలో ఎం.ఓ.యు చేసుకుని , దీని ఆధారంగా పి.అర్.పి. డబ్బులు చెల్లిస్తారు. కాగా ఇక్కడ మాత్రం సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వం ఎనర్జీ సెక్రటరీ ద్వారా ఎం.ఓ.యు చేసుకుంటున్నారు. 2007 పే రివిజన్ ఆలస్యం కావడంతో

సంఘం ద్వారా సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఇది కాస్త రిటైర్డ్ అధికారులకు తీర్పు అనుకూలంగా వచ్చింది. అయినా వీరికి ఇక్కడ డబ్బులు చెల్లించలేదు. 2007%-%2014 వరకు 7 సంవత్సరాలకు గాను పీఆర్.పి అందలేదు. 2014-2021 మధ్య అప్పటి సీఎం కేసీఆర్ పి.ఆర్.పి డబ్బులు ఇప్పించాడు. ఇక 2022%-23, 2023-24, 2024 -%25 వరకు సంబంధించిన పి.ఆర్.పి డబ్బులు, 2007-2014 మధ్య 7 సంవత్సరాల పి.ఆర్.పి డబ్బుల కొరకు అధికారులు ఎదురుచూస్తున్నారు. 2007%-%14 మధ్య పి.ఆర్.పి చెల్లించాలని కోర్టు ఆదేశాలు రావడంతో, వీటిని చెల్లించడంలో జాప్యం మూలంగా, ప్రస్తుత పి.ఆర్.పి డబ్బులు చెల్లించడంలో జాప్యం జరుగుతుందని తెలిసింది. 15 సంవత్సరాల పి.ఆర్.పి డబ్బులు చెల్లించక పోవడం పై అధికారులలో

లోపల మధనపడుతున్నారు. ...అధికారులకు పీ.ఆర్.పి ఒక ... సి.ఎం.ఓ.ఏ లు (ఆఫీసర్ అసోసియే... బ్యాడ్జీలు ధరించి, జీఎం లకు వి... నువ్వు సునావత్ బలరాం నాయ... అధికారులు కోరుతున్నారు.

రూల్ మొదలైన వంటి చర్యలు చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. మొదటగా రిలే నిరాహార దీక్షలో భాగంగా ప్రతి ఏరియా నుంచి కనీసం ప్రతి రోజు ఇద్దరు అధికారులు నిరాహార దీక్ష శిబిరం లో కూర్చోవాలని, విధులలో లేని అధికారులు వారికి సంఘీభావం తెలుపుతూ శిబిరంలో ఉండాలని అనుకున్నట్లు సమాచారం. ప్రతి ఏరియా నుంచి రోజువారీగా దీక్షలో పాల్గొనేవారి పేర్లు పంపించాలని కోరినట్లు తెలిసింది. నిరాహార దీక్షలో పాల్గొనబోయే అధికారుల పేర్ల జాబితా అందిన తర్వాత సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ కి ఈ నిరసన కార్యక్రమాల గురించి అధికా రిక లేఖ సమర్పించడం జరుగుతుందని సమాచారం. ముఖ్యమంత్రి, తదితరు లకు పోస్ట్ కార్డు, మెయిల్ పంపడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని, ఒక కామన్ ప్రొఫార్మా పంపించడం జరుగు తుందని తెలిసింది. తర్వాత ప్రతి అధికారి నాకు ప్లేడే రోజు పనులు ఉన్నందు వలన విధులకు హాజరు కాలేమని లిఖిత పూర్వకంగా తమ పై అధికారు లకు సమాచారం ఇవ్వాలని, ఒక కామన్ ప్రొఫా ర్మా పంపించడం జరుగు తుందని తెలిసింది. అన్ని ఏరియా కమిటీ సభ్యులు తమ ఏరియాకు చెందిన అధికారుల పేర్లను త్వరితగతిన పంపించాలని తెలిపినట్లు తెలిసింది.

## 'ఖని' ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓగా కృపాబాయి

**సూర్య-గోదావరిఖని**



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖలో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్ల పై తెలంగాణ ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. ముగ్గురు డిప్యూటీ డైరెక్టర్లకు జాయింట్ డైరెక్టర్లుగా పదోన్నతి కల్పించడంతోపాటు మరో 36 మంది డాక్టర్లకు సివిల్ సర్జన్లుగా ప్రమోషన్లు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వులతో డాక్టర్ పి.కృపాబాయి కి సివిల్ సర్జన్ గా ప్రమోషన్ ఇస్తూ రామగుండం మెడికల్ కళాశాల(సిమ్స్) కు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ బాధ్యతలను అప్పగించారు. గతంలో ఆమె మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రోగ్రామ్ ఆఫీసర్ గా, మాతృ ఆరోగ్య విభాగం హెడ్ గా కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారనే మంచి పేరు ఉంది. డాక్టర్ పి కృపాబాయి రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ గా బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## తన్నీరు హరీష్ రావుకు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య, వేములవాడ**



మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల మరణించగా, హైదరాబాద్ లోని వారి స్వగృహంలో వారి చిత్ర పటానికి పూలు వేసి, నివాళులర్పించారు. ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## మృతుడి కుటుంబానికి యూత్ సభ్యుల ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణానికి చెందిన ఎలుగు లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ పరిస్థితిని చూసి పాత బస్టాండ్ యూత్ సభ్యులు, వారి మిత్రులు మేమున్నామంటూ అండగా నిలిచారు. అందరు కలిసి 15వేల రూపాయల ఆర్థిక అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలియ చేశారు.ఈ సందర్భంగా లచ్చయ్య కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందించిన మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, రాజీవ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో టిఆర్ఎస్ నాయకుడి కి గాయాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ కి చెందిన టీఆర్ఎస్ నాయకుడు చెలుకల జవహర్ కు మంగళవారం రాత్రి తీవ్ర గాయాలు అయ్యాయి. ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న క్రమంలో యూనియన్ బ్యాంక్ మూలమలుపు వద్ద పడిపోగా తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం హుటాహుటినా సింగరేణి డిస్పెన్సరీ కి తరలించారు.

## న్యాయవాదుల సమస్యలను పరిష్కరించే వారికే పట్టం

### - బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

**సూర్య, వేములవాడ**



న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వారికే డిసెంబర్ లో జరిగే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించడం జరుగుతుందని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. మంగళవారం బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థి హైకోర్టు ప్రముఖ న్యాయవాది రాపోలు భాస్కర్ ప్రచారంలో భాగంగా వేములవాడ బార్ అసోసియేషన్ హాల్ కు విచ్చేసి తనకు మద్దతు తెలిపి గెలిపించినట్లయితే న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ గతంలో బార్ కౌన్సిల్ మెంబర్లుగా గెలుపొందినవారు న్యాయవాదుల సమస్యలను పట్టించుకోలేదని, కనీసం బార్ కౌన్సిల్ కు వెళ్ళిన సందర్భంలో కూడా పలకరించిన దాఖలాలు లేవని, చాలా సమస్యలతో న్యాయవాదులు సతమతమవుతున్నారని, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

## నేడు ఉసిరిక వనంలో కార్తీక వనభోజనాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని శ్రీ కోదండ రామాలయం-షిరిడి సాయిబాబా మందిర ఆవరణలో ఉన్న మామిడి తోట ఉన్న ఉసిరిక వనములో ప్రతి సంవత్సరం మాదిరిగానే కార్తీక వనభోజనాలు (అన్నదానం)ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. భక్తులంతా వచ్చి అన్నసంతర్పణను విజయవంతం చేయాలనీ కోరారు. ఎవరైనా భక్తులు అన్నదానానికి బియ్యం, పప్పులు, ధన రూపేనా, వస్తురూపేనా సహకరించగలరని కోరారు. వస్తు రూపేనా ధన రూపేనా సమర్పించుకునేవారు 8978782591,9885692542,9849526385 9849781549 ఈ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## అంజన్నకు సుజిత్ రావు ప్రత్యేక పూజలు

**సూర్య, మెట్‌పల్లి**



టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు పట్టణంలోని కాశీ బాగ్ హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, లింగంపల్లి సంజీవ్, సోమిడీ శివకుమార్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రముఖ గణిత శాస్త్రవేత్త శకుంతలదేవి జయంతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం శ్రీ సీతారామ సేవా సదన్ వారి సౌజన్యంతో ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త శంకుతల దేవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిత్వవికాసంపై మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. స్థానిక పాఠశాల హెడ్ మాస్టర్ శైలజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీకాకుళం నుండి నిష్ఠల నర్సింహ మూర్తి హాజరై సందేశం ఇచ్చారు. సంకల్ప బలం గొప్పగా ఉంటే ఎంతటి కఠినమైన సమస్యను సులువుగా సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ఉపాధ్యాయులు మల్కా రాంకిషన్ రావు, పద్మజ, గీతారాణి, సంపత్ కుమార్, శ్రీనివాస్, పీఈటి శ్రీనివాస్, మంగ తో పాటు సీతారామ సదన్, కార్యదర్శి డి.గణపతి, కౌండిల్య, పద్మావతి, పాల్గొన్నారు.

## కంటిచూపు రాదనే బాధ తో వ్యక్తి అదృశ్యం

### -ఆచూకీ కోసం బంధువుల ప్రయత్నాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తనకు కంటిచూపు రాదనే బాధ తో ఒక వ్యక్తి అదృశ్యం అయిన సంఘటన రామగిరి మండలం బుధవారంపేట గ్రామంలో జరిగింది. గత కొంత కాలం క్రితం అంకాల కుమారస్వామి ( 45) కంటి ఆపరేషన్ చేయించుకున్న చూపు సరిగ్గా రాలేదు. మళ్లీ కంటి పరీక్ష చేయించుకున్న ఫలితం రాకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. "నేను చనిపోతానని ఇంట్లో పలుమార్లు చెప్పినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారు జామున 3.00 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన తిరిగి ఇంటికి రాలేదు. దీనితో భార్య స్వరూప రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గాలింపు చర్యల్లో భాగంగా కుమారస్వామి స్వంత వ్యవసాయ బావి వద్ద పోలీసులు తనిఖీ నిర్వహించగా అక్కడ ఆయన చెప్పులు , కళ్ళజోడు కనిపించాయి. దీంతో బావి లో గజ ఈతగాళ్ళు సహాయంతో వెతుకులాట చేపట్టారు. అయితే, చివరి వరకు ఆయన ఆచూకీ లభించలేదు. భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి జీవిస్తున్న కుమారస్వామి అదృశ్యమవడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. పోలీసులు ఇంకా గాలింపు కొనసాగిస్తున్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరంకు విశేష స్పందన

**సూర్య,రాయికల్**



మండలం లోని కిష్టం పేట్ గ్రామ ంలో లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల రేకుర్తి కంటి హాస్పిటల్ సౌజన్య ంతో సామాజిక సేవ సభ్యులు లయన్ మాజీ సర్పంచ్ తంగెళ్ల రమేష్ నేతృత్వంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంకు విశేష స్పందన లభిం చింది.ఈ వైద్య శిబిరంకు ముఖ్య అతిథిగా తాటిపాముల వినోద్ కుమార్ పాల్గొనగా 85 మంది కంటి పరీక్ష నిమిత్తము వ్యాధిగ్రస్తులు హాజరు కాగా, రేకుర్తి హాస్పిటల్ టెక్నీషియన్ పరీక్షించి ఆపరేషన్ అవసరం ఉన్న 38 మందిని గుర్తించి ఉచిత రవాణా ద్వారా తీసుకువెళ్లి కంటి శుక్లాలు ఆపరే షన్ నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్ర మంలో జగిత్యాల పట్టణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లగట్ట శంకర్, కోశాధి కారి సామల శ్రీహరి,ఉపాధ్యక్షులు హనుమాన్లు,చిలుక రాజన్న,మానపురి శ్రీనివాస్, విలాస్,దోపటి దేవదాస్, మల్లేశం గ్రామ స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ప్రజలను ఇబ్బందికి గురిచేసిన కూలి పై కేసు నమోదు

**సూర్య చందుర్తి**

మహారాష్ట్రకు చెందిన కూలి పని చేసే కలబండే పండిత్ అను వ్యక్తి మద్యం మత్తులో చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామం మెయిన్ రోడ్డు పై వచ్చిపోయే వ్యక్తులకు ఇబ్బంది కలిగిస్తూ పబ్లిక్ న్యూసాన్స్ చేస్తున్నాడు అన్న సమాచారం మేరకు, పోలీస్ సిబ్బంది అతనిని పట్టుకొని తను పని చేస్తున్న ఓనర్ కి అప్పగించి తదుపరి చర్య కొరకు ఎ ఎస్సై చంద్ర శేఖర్ సంఘటన పరిశీలన మేరకు అతని పైన పబ్లిక్ నూసాన్స్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై జె. రమేష్ తెలిపారు.

# రైతుల ఖాతాల్లో 48 గంటల్లో డబ్బులు జమ

## - గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు - కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రైతులు ఎవరు అధైర్య పడవద్దు కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర దొరుకుతుందని 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని గింజ కటింగ్ లేకుండా కొనుగోలు జరుగుతుందని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్యలు అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రీరాంపూర్ పిఏసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులెవరు అధైర్య పడవద్దని కొనుగోలు కేంద్రాల్లోని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర అందిస్తుందన్నారు. అకాల వర్షాలు నేపథ్యంలో రైతులు ధాన్యాన్ని తడవకుండా



టార్పాలిన్ కవర్లు కప్పాలన్నారు.రైతులు తమ ధాన్యాన్ని ఆరబోసి శుభ్రపరిచి కాంటాలు వేయించాలని, తడిసిన వరి ధాన్యంపై ఐదు శాతం ఉప్పు నీటిని చల్లి ఆరబెట్టాలని మొలకెత్త కుండా ఉంటాయని సూచించారు. 17% లోపు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని నాయకులు కోరారు. ధాన్యం తూకమైన రైతులకు వెంటనే రసీదుతో పాటు ట్రక్ షీట్ అందించాలన్నారు.అనంతరం పెగడపల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు, గంగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, సీఈవో కొలేటి శ్రీనివాస్,సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సీసీ శారద,నాయకులు పొన్నమనేని దేవేందర్ రావు, కామిడీ వెంకట్ రెడ్డి, మాదాసి సతీష్, ఆరెల్లి రమేష్, ఆకుల చిరంజీవి, కొత్తూరి మొండయ్య, దాసరి స్వామి, శిలారపు మల్లయ్య, జంగ శ్రీనివాసరెడ్డి, గాజుల మోహన్, ముష్కే రవి, ముస్కు శ్రీనివాస్, నేదురు రమేష్, ముస్కు మధుకర్, బాలే శివప్రసాద్, వీరగొని రమేష్ గౌడ్, కూస సతీష్, ఆవుల తిరుపతి, ఎనగంటి రవి,కదురు మల్లారెడ్డి,కొండిల్ల ప్రశాంత్, కొనుకటి శ్రీకాంత్, చీర్లంచ రవి, గొడుగు సతీష్, యాట తిరుపతి లతో పాటు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ వాసికి బెహరన్‌లో అంత్యక్రియలు

## - మృతి చెందిన ఐదేళ్లకు గల్ఫ్ కార్మికుడి అంత్యక్రియలకు సన్నాహాలు
## - అంత్యక్రియలకు సమ్మతిస్తూ మృతుడి భార్య అఫిడవిట్ దాఖలు
## - సీఎం ప్రవాసీ ప్రజావాణిలో అందజేసిన ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్

**సూర్య మెట్‌పల్లి**

గల్ఫ్ దేశం బెహరన్‌లో మృతి చెందిన పట్టణ వాసి శ్రీపాద నరేష్‌కు త్వరలో అక్కడే అంత్యక్రియలు నిర్వహించనున్నారు.ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లిన నరేష్ అక్కడ మృతి చెందినట్లు ఇటీవల కుటుంబ సభ్యులకు తెలిసింది. అయితే నరేష్ మృతి చెంది ఐదు సంవత్సరాలు కావడంతో మృతదేహం అక్కడి మార్చురీ ఫ్రీజర్‌లో ఉంచారు. శవాన్ని భారత్‌కు రవాణా చేయడం సాధ్యం కాదని ఇండియన్ ఎంబసీ స్పష్టం చేయడంతో.. బెహరన్ లోనే అంత్యక్రియలు నిర్వహించేందుకు సమ్మతిస్తూ, మృతుని భార్య శ్రీపాద లత (మునికోట నాగమణి) నిరభ్యంతర పత్రంపై సంతకం చేశారు. తదుపరి చర్యల కోసం కోరుట్ల ఎమ్మెల్యే



డా. కల్వకుంట సంజయ్ సీఎం ప్రవాసీ ప్రజావాణిని సందర్శించి మృతుడి సోదరుడు ఆనంద్ తో కలిసి నోటరీ అఫిడవిట్ (నిరభ్యంతర పత్రం) ను ప్రజావాణి ఇంచార్జి డా. జి. చిన్నారెడ్డికి, తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డికి అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం, బహరేన్ లోని ఇండియన్ ఎంబసీతో సమన్వయం చేసి అక్కడే అంత్యక్రియలు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. మృతుడి సోదరుడు ధర్మపురి ఆనంద్ బహరేన్ వెళ్లి అంత్యక్రియలకు హాజరుకానున్నారు. బహరేన్‌లోని సామాజిక కార్యకర్తలు డి.వి. శివకుమార్, కోటగిరి నవీన్ కుమార్, నోముల మురళి భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు.ఎమ్మెల్యే వెంట ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబర్లు నంగి దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, సామాజిక సేవకులు మొరపు తేజ, ఆకుల ప్రవీణ్, బొజ్జ అమరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీలు

**సూర్యరాయికల్**

తెలంగాణ గెజిటెడ్ ఉపాధ్యాయ సంఘం,టీపాట్ ఆధ్వర్యంలో రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో



మండలంలోని విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భోగ రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత శక్తులను బయటకు తీయడానికి విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తు, జిల్లా స్థాయిలో కూడా మంచి ప్రతిభను కనబరచాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన,ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించారు.ఉపన్యాస పోటీలలో ప్రథమ బహుమతి అనుశ్రీ (కస్తూరి భా గాంధీ పాఠశాల)రెండవ బహుమతి డి.అలేఖ్య (రాయికల్ బాలికల ఉన్నత పాఠశాల)తృతీయ బహుమతి నిత్య శ్రీ (కేజీబీవీ రాయికల్) సాధించగా,క్విజ్ పోటీలో ప్రథమ బహుమతి రామాజీపేట్ ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి రాయికల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు.ఉపన్యాస పోటీలో ప్రథమ బహుమతి డి. చంద్రిక (అల్లీపూర్ హైస్కూల్),ఎ.దీక్ష మాహి (కేజీబీవి రాయికల్), తృతీయ బహుమతి కె.శ్రీరామ్ (బాలికల ఉన్నత పాఠశాల) విద్యార్థులు బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,కార్యక్రమ ఇంచార్జి, ప్రధానోపాధ్యాయులు భోగ రమేష్,చిప్ప మల్లేశం,పొన్నం రమేష్, జీవన్ రెడ్డి, రాపర్తి నర్సయ్య,చిలివేరి విజయ్,శ్రీనివాస్ రెడ్డి,పద్మలు పాల్గొన్నారు.

## నేత్రదాత కుటుంబానికి అభినందన జ్ఞాపిక అందజేత

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన కేశెట్టి రాజేశ్వరి ఈ లోకాన్ని విడిచిపెట్టిన ఆమె చూపు మాత్రం



సజీవంగానే ఉంది. ఆమె అమూల్యమైన నేత్రాలను దానం చేయడం ద్వారా ఇద్దరు వ్యక్తుల జీవితాల్లో వెలుగు నింపిన ఈ సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలిచింది. మానవతా భావంతో చేసిన ఈ మహోన్నత నిర్ణయాన్ని గుర్తిస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్-సెంటినరీ కాలనీ, లయన్స్ క్లబ్ ఆఫ్- కమాన్‌పూర్, సదాశయ ఫౌండేషన్ సంయుక్తంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, జాతీయ కార్యదర్శి లింగమూర్తి చేతుల మీదుగా నేత్రదాత కుటుంబానికి అభినందన జ్ఞాపికను అందజేశారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ మనిషి తన జీవితంలో సేవ చేయడం గొప్పది, కానీ మరణానంతరం కూడా మరొకరికి వెలుగు ఇవ్వడం అత్యున్నతమైన సేవ అని అన్నారు. ఇలాంటి నిర్ణయం తీసుకున్న కేశెట్టి రాజేశ్వరి కుటుంబం సమాజానికి ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులైన కుమారులు సత్యనారాయణ, నాగరాజు, కుమార్తెలు అరుణ, స్వరూప, స్వప్న లకు , ఇతర కుటుంబ సభ్యులకు, బంధువులకు లయన్స్ క్లబ్ మరియు సదాశయ ఫౌండేషన్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, సానా రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ ,మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి, కలవచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,దొంతుల సురేష్,కొత్త కమలాకర్, బంధువులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీసీఐ కొనుగోళ్లలో ప్రతిష్టంభన

### - రెండు రోజులు పత్తి కొనుగోళ్లు బంద్

**సూర్య జమ్మికుంట**

కేంద్ర ప్రభుత్వ పత్తి కొనుగోలు సంస్థ సీసీఐ కొత్తగా అమలు చేస్తున్న నిబంధనలకు నిరసనగా పత్తి మిల్లుల యాజమాన్యాలు తెలుగు మేరకు రెండు



రోజులు పత్తి కొనుగోలు నిలిపివేయనున్నారు మంగళవారం కరీంనగర్ అదనపు కలెక్టర్‌తో సమావేశమైన మిల్లు యాజమాన్యాలు మార్కెటింగ్ అధికారులు ఈ మేరకు రైతులకు విజ్ఞప్తి చేసారు సీసీఐ కొనుగోలు కోసం కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేయడంలో పాటు జిన్నింగ్ మిల్లులను కేటగిరిగా విభజించి కొత్త నిబంధనల ప్రకారమే పత్తి కొనుగోలు చేయడానికి సిసిఐ చేసిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మిల్లు యాజమాన్యాలు సిసిఐతో పాటు ప్రైవేట్ కొనుగోలు కూడా నిలిపివేశారు సీసీఐ కొత్త నిబంధనలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం సైతం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో సమస్యపై స్పష్టత వచ్చేవరకు రెండు రోజులు జమ్మికుంట మార్కెట్ పత్తి తీసుకురావద్దని పత్తి మిల్లర్లు మార్కెటింగ్ అధికారులు సూచించారు.

## మానవత్వం చాటిన బీసీ విద్యార్థి నాయకుడు

### - దొరికిన సెల్ ఫోన్ పోలీస్ స్టేషన్లో అప్పగింత

**సూర్య మెట్‌పల్లి**

జగిత్యాల జిల్లా బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు జెట్టి నరేంద్ర పట్టణంలోని దుబ్బవాడలో తన ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు ఇంటి ముందర ఎవరిదో ఫోన్ పడిపోయినట్లుగా గమనించాడు, దానిని తీసి వెంటనే చుట్టు



పక్కల వారిని వివరాలు అడగగా ఎవరు మాకు తెలియదు అన్నారు.కానీ తను ఆ వస్తువుని స్వార్థంగా వాడుకోక మానవత్వంతో తీసుకువెళ్లి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాజునాయక్‌కు అందించారు. అనంతరం ఎస్సై నరేందర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఎండి ముక్తార్ బాయ్, జెట్టి నరేష్ పాల్గొన్నారు.

## బిసిలను అన్యాయం చేస్తున్న మూడు పార్టీలు

### - తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన జేఏసి నాయకులు

**సూర్య వీణవంక**

బిసిల పట్ల మూడు పార్టీలు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు బిసి రిజర్వేషన్లపై చిన్న చూపు చూస్తున్నాయని జేఏసి నాయకులు అన్నారు. ఇకపై



అలాగే కొనసాగితే రానున్న రోజుల్లో మూడు పార్టీలకు తగిన గుణపాఠం చెబుతూ, గ్రామ గ్రామాన అడ్డుకుంటామని హెచ్చరించారు. మంగళవారం బిసి లకు 42 శాతం కల్పించాలని రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కి రిప్రజెంటేషన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి మండల నాయకులు సదానందం మాట్లాడుతూ రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ఈ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, అలాగే 42 శాతం రిజర్వేషన్లలో 30 వర్గీకరణ చేయాలని అన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ప్రభుత్వం బిసి సబ్ ప్లాన్ నిధులను బిసి విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కోసం తక్షణమే 40 వేల కోట్లు కేటాయించి ఖర్చు చేయాలని, ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసి నాయకులు బుచ్చన్న గౌడ్, శ్రీనివాస్ యాదవ్, సదానందం, రవి, రమేష్, వినయ్, అనిల్, లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఏజీఎంను సన్మానించిన ఆర్జీ-2 ఏరియా పర్సనల్ విభాగ అధికారులు

**సూర్య సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 ఏరియా పర్సనల్ విభాగ అధిపతిగా విధులు నిర్వహిస్తున్న పుప్పాల అరవింద రావు డిజిఎం నుండి ఏజీఎంగా పదోన్నతి పొందిన సందర్భంగా మంగళవారం ఆర్జీ-2 ఏరియా లోని




పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, గని సంక్షేమ అధికారులు వారిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఏజీఎం గా పదోన్నతి పొందిన అరవిందరావు కు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి యొక్క విషయ పరిజ్ఞానం, అనుభవాలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివైపిఎంలు వేణు గోపాల్, వంశీధర్, సంక్షేమ అధికారులు సాయి కృష్ణ, అజీజ్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే కర్ర నీ స్టాండ్ ఏంటో ప్రకటించాలి

**- మీ ప్యానెల్ డైరెక్టర్లంతా కాంగ్రెస్ లో ఉన్నారా.. లేదా..? - ఎమ్మెల్యే గంగుల, బీజేపీ నేతలను కలవడం ఏంటి..?**
**- డిసిసి ప్రధాన కార్యదర్శి మూల వెంకట రవీందర్ రెడ్డి**

సూర్య, కరీంనగర్

దమ్ముంటే అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ ప్యానల్ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా లేదా.. కాంగ్రెస్ పై మీ స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ రూరల్ మండలం మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు మూల వెంకట రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కర్రతోపాటు డైరెక్టర్లంతా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి విలేకరుల సమావేశం లో మేమంతా కాంగ్రెస్కు చెందిన ప్యానల్ డైరెక్టర్లమని ప్రకటించాలని సవాల్ విసిరారు. మంగళవారం మూల వెంకట రవీందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అర్బన్ బ్యాంకు కర్ర రాజశేఖర్ డైరెక్టర్లతో కలిసి ఈరోజు కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలు ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలవడం అభినందనీయమని పేర్కొన్నారు. మీనాక్షి నటరాజన్ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారని అన్నారు. కానీ చైర్మన్ కర్ర రాజశేఖర్ డైరెక్టర్లంతా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారమేనని ముందు ప్రకటించాలని రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకరు బిజెపి నేతలు వద్దకు వెళ్లి కర్ర రాజశేఖర్, డైరెక్టర్లు కలవడం ఏంటి అని ప్రశ్నించారు. అంటే బిజెపి బీఆర్ఎస్ పార్టీతో కర్ర రాజశేఖర్ ప్యానల్ అంటగాగి మ్యాచ్ ఫిక్సింగ్ పెట్టుకుని అనైతిక చర్యలకు పాల్పడడం దారుణమని మండిపడ్డారు. మేమే గొప్పవాళ్ళం మేమే విజయం



సాధించామని విర్రవీగడం సరికాదని సూచించారు. రాజశేఖర్ నీకు దమ్ము ధైర్యం ఉంటే ప్రెస్ మీట్ నిర్వహించి మేమంతా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామని చెప్పాలని సవాల్ విసిరారు. ఇలా ప్రకటించకపోతే మాత్రం బీఆర్ఎస్ బిజెపి వాళ్ళతో కలిసి మ్యాచ్ ఫిక్సింగ్ అయిన ట్లేనని భావించాల్సి వస్తుందని ఆరోపించారు. ఆరోపణలకు ఫుల్ స్టాప్ పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీలో ఉన్నావా లేదా చెప్పాలని రవీందర్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలు ఈ విషయంలో జోక్యం చేసుకొని కర్ర రాజశేఖర్ వైఖరిపై వివరణ తీసుకోవాలని కోరారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**- ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపురావు - ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ సంబరాలు**

సూర్య, కొత్తపల్లి

జర్నలిస్టు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( ఐఎఫ్ డబ్ల్యూజె) 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ లోని ఫెడరేషన్ కార్యాలయంలో మంగళవారం వజ్రోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ముందుగా జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ డాక్టర్ కె. విక్రమ్ రావుకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాపురావు మాట్లాడుతూ... ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని




1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. దేశంలోనే 28 రాష్ట్రాల తో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ లోని జర్నలిస్టుల సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తున్నదని పేర్కొన్నారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజె కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తూ వస్తున్నదన్నారు. అందులో ముఖ్యంగా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ తక్షణం అమలు చేయాలి. జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయాలి. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలి. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయా లని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అంది౦చి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రు లలో పని చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌక ర్యం కల్పించాలన్నారు. గత సంవత్సరంన్నర కాలంగా అక్రిడేషన్లను పొడిగించడం సరికా దన్నారు. వెంటనే నూతన అక్రిడిటేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నరేందుల ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు, కొమ్ము గణేష్, సురేష్, సహాయ కార్యదర్శి కిరణ్, నాయకులు శంకర్ రెడ్డి, సతీష్, జీవన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం-గ్రామ పంచాయతీకి 10 కుర్చీలు

**-మాజీ ఉపసర్పంచ్ ఉగ్గే ఉదారత**


సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం రాజాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఉగ్గె కుమార్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా 10 కుర్చీలను మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి డి. కిరణ్ కు ఉచితంగా అందజేశారు. గ్రామ పంచాయతీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అందజేశారు. గ్రామ పంచాయతికి అవసరమైన సామాగ్రిని వ్యక్తిగతంగా అందించడం సమాజంలో మంచి సందేశాన్ని ఇస్తుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రుల స్మారకార్థం గ్రామానికి ఉపయోగపడే వస్తువులను విరాళంగా ఇవ్వడం గొప్ప ఆలోచనగా వారు ప్రశంసించారు.గ్రామ పంచాయతి కార్యదర్శి డి కిరణ్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా, ఇతరులు కూడా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పాశం ఓదెలు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లెల కొమురయ్య, డైరెక్టర్ పుల్లెల సతీష్, మాజీ ఉపసర్పంచ్ సంపత్, మాటేటి రవి, ఎలువాక అజయ్, ఉగ్గే ప్రశాంత్ పాల్గొన్నారు.

## 8వ తేదీ వరకు పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

సూర్య, పెద్దపల్లి ప్రతినిధి



2024-25 ఖరీఫ్ సీజన్ సంబంధించి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 8 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2024-25 ఖరీఫ్ పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పై అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల యాజమాన్యం తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ 2024 సీజన్ సంబంధించి 99.5 శాతం సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసి సీఎంఆర్ డెలివరి లో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని , దీనికి కృషి చేసిన మిల్లర్లకు, అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.జిల్లాలోని 11 రైస్ మిల్లుల పరిధిలో మరో 29 ఏసికే రైస్ సరఫరా పెండింగ్ ఉందని, పెండింగ్ రైస్ డెలివరీ కూడా గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. రబీకి సంబంధించి రైస్ డెలివరీ కూడా గడువు లోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కేటాయింపు కు బ్యాంకు గ్యారంటీ అందించడం తప్పనిసరిగా ఉందని కలెక్టర్ తెలిపారు. మిల్లర్లందరు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీ సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ ను అందించిన ఆలయఫౌండేషన్

సూర్య, ఇల్లందకుంట



ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన గుడి వసంత (75 ) అనారోగ్యం కారణాల వల్ల ఆస్పత్రిలో చేరగా ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అవసరం కాగా ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో ఆమెకు ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ ను అందించారు. ఈ సందర్భంగా ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ వరంగల్ జిల్లాలో విద్యా వైద్యం మరియు ఉపాధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, వికలాంగులకు జైపూర్ ఫుట్ ను, తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాల ను ఏర్పాటుచేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది కుమార్, పోరెడ్డి కిషన్ రెడ్డి గుడి శ్రీధర్ రెడ్డి , ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత పాల్గొన్నారు .

## భూసారంపై రైతులకు అవగాహన సదస్సు

సూర్య, రామడుగు



రామడుగు మండలం గోపాల్ రావుపేట రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా భూసార పరీక్షా పత్రాల- వితరణ ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసా య శాఖ మంత్రివర్యుల ఆధ్వర్యం లో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు రైతులను ఉద్దేశించి ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి జె.భాగ్య లక్ష్మీ మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతను ఫలితాలను చక్కగా వివరించారు. అనంతరం రైతు వేదికనందు భూసార పరీక్షా పత్రాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఏడీఏ ఎన్. ప్రియదర్శిని మండల వ్యవసాయ అధికారిని ఇంజపురం త్రివేదిక గోపాల్ రావుపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండిసత్యం రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారులు అనంతరాజ్ సంపత్ రమేష్ గోవర్ధన్ గుండి గోపాల్ రావుపేట క్లస్టర్ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి పడిపూజ

సూర్య, కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లోని పాండవుల గుట్టపై నిర్మించిన అయ్యప్ప దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ఆలయంలో మహా దివ్య పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ ఎస్ చంద్రమౌళి గురు స్వామి, బ్రహ్మ శ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురుస్వామి చేతుల మీదుగా అయ్య ప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం ,మహా దివ్య పడిపూజ కార్యక్ర మం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామస్మరణ తో, కీర్తనలతో, అయ్యప్ప స్వాములు నృత్యాలతో ఆలయం మార్మోగింది. మహా దివ్య పడిపూజకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పడిపూజ మహోత్సవాన్ని వీక్షించారు.

## డ్రైవింగ్ శిక్షణ కోర్సు కొరకు దరఖాస్తుల ఆహ్వానం

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని జిడికే-7 ఎల్ఈపి మైన్ పరిసర గ్రామాలకు సంబంధించిన పర్యావరణ నిర్వహణ ప్రణాళిక (ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ ప్లాన్), పర్యావరణ అనుమతి షరతుల ( ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ కండిషన్స్ ) ప్రకారం ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల యువత కోసం డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుచున్నదని ఆర్జీ-2 ఏరియా అధికార ప్రతినిధి & ఎజిఎం( పర్సనల్) పి. అరవింద్ రావు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. 18 సంవత్సరాల పైబడి ఉన్న స్త్రీ, పురుష యువకులు ఈ శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ కోర్సు పూర్తి చేసిన తరువాత అభ్యర్థులకు లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ అందజేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం వీర్లపల్లి, మరేడుపాక, విట్టల్ నగర్, రమేష్ నగర్, అల్లూర్, పోతన కాలనీ గ్రామాల యువతకు వర్తిస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి గల యువతీ, యువకులు తమ దరఖాస్తులను ఎజిఎం పర్సనల్ వారి కార్యాలయం,ఆర్జీ-2 డివిజన్ లో అందజేయాల్సిందిగా కోరారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హతను బట్టి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు సమర్పించుటకు ఈ నెల 07వ తేదీ చివరి తేదీ అని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం

## - భద్రత పెంపుదలపై ప్రత్యేక దృష్టి - పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**సూర్య, కరీంనగర్**

కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని, ప్రజల భద్రతకు పోలీస్ శాఖ ప్రాధాన్యతనిస్తోందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. గత మూడు సంవత్సరాల రికార్డులను పరిశీలిస్తే 2025 సెప్టెంబర్ నాటికి ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని వెల్లడించారు. 2023లో 673 ప్రమాదాలు, 2024లో 774 కాగా, 2025లో ఇప్పటివరకు 621 కేసులు నమోదయ్యాయని తెలిపారు.సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ "ప్రతి ప్రాణ నష్టం బాధాకరం. ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం," అని పేర్కొన్నారు. ప్రమాదాలు ఎక్కువగా రాష్ట్ర రహదారుల సమీప గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్నాయని, ఆ



ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.ప్రమాదాల నియంత్రణకు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బ్లాక్ స్పాట్స్‌లో మెరుగుదల చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.వాహనదారులు వేగ పరిమితిని పాటించాలి, మద్యం సేవించి వాహనం నడపరాదు, హెల్మెట్/సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలి, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడరాదు అని సూచించారు. "నిబంధనలు పాటించడం కేవలం చట్టం కోసం కాదు – మీ ప్రాణ రక్షణ కోసం" అని విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదాలు, భద్రతకు సంబంధించిన అత్యవసర సమాచారం కోసం డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పిలుపునిచ్చారు.



# ఆర్టీసి బస్సు ప్రమాదాలపై ప్రభుత్వం సమీక్ష సమావేశాలు నిర్వహించాలి

## - బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు

**సూర్య, కరీంనగర్**

రాష్ట్రంలో జరుగుతున్న ఆర్టీసి బస్సు ప్రమాదాలపై ప్రభుత్వ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ రాజీవ రహదారిపై మంగళవారం తెల్లవారు జామున జరిగిన ఆర్టీసి బస్సు.. ట్రాక్టర్‌ను ఢీ కొన్న రోడ్డు ప్రమాద ఘటన తో పాటు చేవేళ్ళ లో జరిగిన ఆర్టీసి బస్సు, టిప్పర్ ఢీ కొన్న ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవేళ్ళ రోడ్డు ప్రమాదంలో 20 మంది మృతి చెందడం, రేణికుంట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 16 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డ పట్ల మాజీ మేయర్ విచారణ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి బస్సులకు జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాదాలపై ప్రజలు ఆంధోళన చెందుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బస్సు ప్రయాణికుల పట్ల చాలా జాగ్రత్తలు వహించి... ఇలాంటి ప్రమాదాలకు అడ్డు కట్ట వేయాలని అన్నారు. ప్రభుత్వం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి...ఆర్టీసి అధికారులు, సిబ్బందికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ఆర్టీసి బస్సులు నడిపే డ్రైవర్లకు ప్రమాణ సమయంలో పాటించే జాగ్రత్త చర్యలపై వివరించాలని...డ్రైవింగ్ పట్ల అప్రమత్తంగా వ్యవహరించేలా హెచ్చరికలు జారీ చేయాలని కోరారు. బస్సు ప్రయాణాల విషయంలో మెరుగైన ప్రమాణాలను పాటించేలా ఆర్టీసి యంత్రాంగానికి తగిన సూచనలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసోవాలన్నారు. ఆర్టీసి బస్సు ప్రమాదాలు జరగకుండ ముందస్తుగానే బస్సులను పూర్తి స్థాయిలో వాటి కండీషన్ పట్ల తనిఖీ చేసి...ప్రయాణానికి సిద్ధం చేసేలా తగిన జాగ్రత్తలు చేపట్టాలని కోరారు. ఆర్టీసి బస్సు రోడ్డు ప్రమాదాలతో చాలా కుటుంబాలు వారి బంధువులను కోల్పోవడం బాధకమని అన్నారు. జరిగిన ఘటన పట్ల విచారణ వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. బస్సు ప్రమాదాల్లో చనిపోయిన మరియు గాయపడిన వారిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# 263 గ్రామ పంచాయితీలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమము

## - కలెక్టర్ ఆదేశాలు పాటించకపోతే కఠిన చర్యలు - 11వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్

## - పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామ పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు, కాలానుగుణ ప్రభావిత వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనుటకు గాను గ్రామ పంచాయతీల పరిధిలో అన్ని పల్లెలు, వాడలు, పరిశుభ్రంతో పాటు పచ్చదనంతో వ్యాధులు ప్రబలకుండా ఉంచుటకు గాను. ఈ నెల 03వ తేదీ నుంచి 11వ తేదీ (07 రోజులు) వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నిర్ణయించారని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్, పన్నూరు గ్రామాలలో ఆయన పారిశుధ్య పనులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారా! లేదా! అని ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలోని అన్ని వాడలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించవలెనని, గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి తడి చెత్త-పొడి చెత్త గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించవలెనని, గ్రామంలోని 'ప్రతి వీధికి సిబ్బందిని కేటాయించి, చెత్త సేకరణ సక్రమంగా జరుగునట్లు" తగు చర్యలు గైకొనవలేనన్నారు. గ్రామంలోని అన్ని వాడలలో & ఖాళీ స్థలము/ ప్లాట్లలో ప్లాస్టిక్ కలెక్షన్ మరియు చెత్త సేకరణ చేయవలెను. గ్రామ పరిధిలో గల ఖాళీ స్థలం/ ప్లాట్లలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించునట్లుగా తగు చర్యలు గైకొనాలి. అందుకు అగు ఖర్చును సంబంధిత ఖాళీ స్థలం/ ప్లాట్ యజమాని నుంచి వసూలు చేయాలని, ప్రతి రోజు గ్రామములోని మురికి కాల్వలను శుభ్రపరిచి "నీరు సులభంగా ప్రవహించినట్లు" తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఆస్తులు అయిన పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్ / డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, నర్సరీ, తెలంగాణ క్రీడా ప్రాంగణలను శుభ్రముగా ఉండునట్లు తగు ఏర్పాట్లు చేయవలేనన్నారు. గ్రామ పంచాయతీ ఇంటి పన్నులు. లైసెన్స్ ఫీజులు మొదలగునవి "డిమాండ్ నోటీసులు ఇచ్చి 50 శాతం వసూలు అక్టోబర్ 31వ తేదీ లోపు, 100 శాతం వసూలు నవంబర్ 30వ తేదీ లోపు" పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకొని, రసీదులను ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో నమోదు చేయవలెనని కోరారు. గ్రామంలోని అన్ని వాడలలో ఫాగింగ్ చేయించాలన్నారు. గ్రామములోని మాంసాహారం విక్రయించే దుకాణాల నిర్వహణ సరిగ్గా లేకపోతే 'జరిమానా విధించి వసూలు చేయాలని, "లైసెన్స్ రద్దు చేయాలన్నారు. త్రాగు నీటి సరఫరా పైప్ లైనులకు సంబంధించి ఎలాంటి "లీకేజీలు లేకుండా చూడాలి', మిషన్ భగిరధ అధికారుల సమన్వయంతో ప్రతి రోజు క్లోరినేషన్ చేసిన నీటి మాత్రమే సరఫరా చేయాలని కోరారు. గ్రామపంచాయతికి సంబంధించిన అన్ని రకాల పౌర సేవలను సకాలములో పూర్తి చేయవలెనన్నారు. గ్రామంలోని అన్ని రకాల దుకాణాలను ఆన్లైన్‌లో నమోదు కానిచో నమోదు చేయవలెను, రెన్యువల్ కి సంబంధించిన దుకాణాల యొక్క లైసెన్స్ ఫీజు 15.11.2015 కల్ల వసూలు చేసి ఆన్లైన్ లో నమోదు చేయవలెనీ సూచించారు. డిపిఒ వెంట రామగిరి ఎంపీఓ దేవరకొండ ఉమేష్, పంచాయతీ సెక్రటరీలు గంగుల సంతోష్, భూక్య ప్రేమలత, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, పెరుమండ్ల అభి తదితరులు పాల్గొన్నారు.



# వార్షిక ప్రతిభ పాటవా పోటీలకు ఎంపిక

## - అభినందించిన మండల విద్యాధికారి మహేష్

**సూర్య, శాల్యా శ్రీరాంపూర్**



టీ శాట్ మరియు తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో వార్షిక ప్రతిభ పోటీలు మండలంలోని ఉన్నత పాఠశాలలో ఉపన్యాస వ్యాసరచన క్విజ్ మొదలైన విభాగాలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించారు. గంగారం జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థిని ఎం సహస్రి ఉపన్యాస పోటీలో,పెగడపల్లి జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థులు వ్యాసరచన పోటీలో కె సాయి హర్షిత, క్విజ్ మరియు టాలెంటు విభాగంలో కే నిశాంత్ లు ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ వారిని అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ప్రతిభాపాట పరీక్షలు ఉపయోగపడతాయని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇలాంటి పరీక్షల ద్వారా భవిష్యత్తులో పోటీ పరీక్షలు విభాగానికి మరియు జీవన నైపుణ్యాలకు ఉపయోగపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సునీత,రఘురాం,జగదీశ్వర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్కపేట రిజర్వాయర్‌లో పడి వృద్ధుడు మృతి

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలం మల్కపేట ప్రాజెక్టులో నిజామాబాద్ గ్రామానికి చెందిన బద్దెపురి నారాయణ (80) అనే మతిస్థిమితంలేని వృద్ధుడు పడి మృతి చెందినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. గత నెల 31న రాత్రి సమయంలో ఇంట్లోనుండి వెళ్ళిపోయి, కనబడటం లేదని అతని కొడుకు సోమవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు. నారాయణ గురించి వెతుకుతున్న సందర్భంలో మంగళవారం అతని కుటుంబ సభ్యులకు మల్కపేట రిజర్వాయర్లో ఒడ్డుకి శవంలా కొట్టకొని వచ్చి కనిపించగ తమకు సమాచారం అందించారన్నారు. ఘటన స్థలానికి చేరుకొని డెడ్ బాడీని బయటకి తీపించి, శవపంచనామ నిర్వహించి సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. మృతుని కుమారులు, కూతుర్లు ఉన్నారు. తమ తండ్రి మతిస్థిమితం లేక నీటిలో దిగడం వల్ల, ప్రమాదవశాత్తూ మునిగి ఈత రాక చనిపోయి ఉంటాడని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

## - ట్రాఫిక్ ఎస్సై సహదేవ్ సింగ్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



వాహనదారులు తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ఎస్సై సహదేవ్ సింగ్ అన్నారు.మండలంలోని పెద్దకల్వల వద్ద పెద్దబొంకుర్ నుండి రూల్స్ పాటించకుండా వచ్చే వాహనదారులను ఎస్సై తనిఖీ చేసి తిరిగి పంపించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు ఎదురెదురుగా రావడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. వాహనదారులు సరైన ధ్రువపత్రాలతో పాటు హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సౌకర్యార్థం కోసం మీ తల్లిదండ్రులు మీకు వాహనాలు అందిస్తే నేటి యువత వాహనాలు అజాగ్రత్త, వేగంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తు వాహనాలను నడిపిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురై కన్నవారికి కన్నీటిని మిగులుస్తున్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబంధనలు పాటించకుండా ఉల్లంఘించిన వారికి జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకులాల్లో మిగిలిన సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

## - చిన్న బోనాలలో కౌన్సెలింగ్ ప్రక్రియ పరిశీలించి, అధికారులకు సూచనలు

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలిన సీట్ల భర్తీకి మంగళవారం నిర్వహిస్తున్న కౌన్సెలింగ్‌ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. 2025-2026 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీకి ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించారు.

# రైతుల అగచాట్లు ప్రభుత్వానికి పట్టవా..!?

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



ఆరుగాలం కష్టపడి పండించిన పంట తుఫాను తాకిడికి నష్టపోయి నానా అగచాట్లు పడుతున్న రైతుల బాధలు పట్టవా...?? అని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరు వాసుదేవ రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడున్న రైతులతో వారు మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్‌లో ఐకెపి, ప్యాక్స్, డిసిఎంఎస్, హాకా సంస్థల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించి కొను గోళ్ళు వేగవంతం చేయకపోవడం మూలంగా అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఒకవైపు మొంథా తుఫాన్ రైతులను తీవ్ర నష్టాలపాలు చేస్తే, కొద్దో గొప్పో చేతికి వచ్చిన పంట అమ్ముకుందామని వస్తే సెంటర్ నిర్వాహకులు అనేక కొర్రీలు పెడుతూ కొనుగోలు చేయడం లేదని, పక్షం రోజులుగా మార్కెట్ లోనే ధాన్యం కాపలా ఉంటున్నారని అన్నారు. తేమ పేరుతో కాంటాలు వేయకపోవడం మూలంగా అకాల వర్షాలతో ధాన్యాన్ని ఆరబోస్తూ కుప్పలు పోస్తూ ప్రతినిత్యం ఇబ్బందులు పడుతున్నార న్నారు. వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నప్పటికి ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలు వేగవంతం చేయకపోవడం శోచనీయమన్నారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొను గోలు చేస్తామని ప్రభుత్వ పెద్దలు చెప్పినప్పటికి ఆచరణలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. తేమ శాతం సాకుతో కొనుగోళ్లను నెమ్మదిగా చేస్తున్నారని, మార్కెట్ లో రైతులకు కనీస సౌకర్యాలు లేవన్నారు. టార్పాలిన్లు, మంచినీటి సౌకర్యం లేక రైతులు నానా అగచాట్లు పడు తున్నారన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, లేని యెడల జిల్లా కలెక్టరేట్‌ను, మంత్రి ఇంటిని ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వా న్ని హెచ్చరించారు.

**- ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి...**

మొంథా తుఫాన్ మూలంగా తీవ్రంగా నష్టపోయి న ప్రతి రైతును ప్రభుత్వం అన్ని విధాల ఆదుకో వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా 30 వేల ఎకరాలకు పైగా పంట నేలపాలు అయింద న్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేలు త్వరిత గతిన పూర్తి చేసి ఎకరానికి 50 వేల నష్టపరిహా రం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల శంకర్, సైదాపూర్ మండల కార్యదర్శి గుండేటి వాసుదేవ్, నాయకులు కదిరె రమేష్, ఎండి. హుస్సేన్, రాజయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలను భయబ్రాంతులకు గురి చేస్తే అగ్నికి ఆజ్యం పోసినట్టే

## - తక్షణమే ఫీజురియాంబర్స్ బకాయిలు విడుదల చెయ్యాలి - జిల్లా పరిషత్ మాజీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



విద్యాసంస్థలను భయబ్రాంతులకు గురి చేస్తే అగ్నికి ఆజ్యం పోసినట్టే అని ప్రభుత్వం తక్షణమే ఫీజు రియాంబర్స్ బకాయిలు విడుదల చెయ్యాలని మాజీ జెడ్పి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ డిమాండ్ చేశారు. ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలు విడుదల చెయ్యాలని రాష్ట్రంలోని డిగ్రీ & పీజీ కళాశాలల యాజమా న్యలు ఇచ్చిన నిరవధిక బంద్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వివిధ కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకులతో కలిసి జగిత్యాల పట్టణం లోని తహసీల్ చౌరస్తా వద్ద భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన అనంతరం, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి బిఆర్ఎస్ పార్టీ పక్షాన సంఘీభావం ప్రకటించారు. అనం తరం వసంత మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం తో విద్యార్థుల, యాజమాన్యం భవిష్యత్ ప్రశ్నర్థ కంగా మారిందన్నారు. ప్రభుత్వం నిరంకుశ ధోరణి తో విద్యార్థులు విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సాక్ష్యత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతిలో విద్య వ్యవస్థ ఉండి, విద్యార్థుల భవిష్యత్ తో ఆటలు ఆడడం దుర్మార్గకరం అన్నారు. జగిత్యాల జిల్లాలో సుమా రు రూ. 70-100 కోట్ల వరకు నిధులు పెండింగ్ లో ఉన్నాయని, రాష్ట్రంలో సుమారు 10 వేల కోట్ల వరకు ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్షిప్‌లు చేరాయన్నారు. ఇప్పటికే జగిత్యాల జిల్లాలో 10 కళాశాలలు ఆర్థిక ఇబ్బందులతో మూతబడి ఉన్నాయని, ప్రస్తుతం 11 కళాశాలలు ఆర్థిక ఇబ్బందితో కొట్టుమిట్టడుతూ కళాశాలలు నడిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం ప్రవీణ్, చింతల గంగాధర్, గంగిపెల్లి వేణు, పెండెం గంగాధర్, గాజుల శ్రీనివాస్, పట్నం అనురాధ, నీలి ప్రతాప్, ప్రణయ్ తో పాటు డిగ్రీ, పీజీ కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుతోపాటు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి

## - ఆర్మీ మేజర్ కందుకూరి భరత్ వంశీ

**సూర్య జగిత్యాల అర్బన్**



చదువుతోపాటు నిర్దిష్టమైన లక్ష్యం ప్రణాళిక, స్ఫూర్తివంతమైన ఆలోచనలు ఉన్నప్పుడు దేన్నైనా సాధించగలమని, అదే ఆత్మవిశ్వాసంతో ముందు కు వెళ్లాలని ఆర్మీ మేజర్ కందుకూరి భరత్ వంశీ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతి బాపూలే బాలికల విద్యాలయం ఆవరణలో ఏర్పా టు చేసిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.విద్యాలయం ప్రిన్సిపల్ దుర్సెటి మంగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్మీ మేజర్ కందుకూరి భరత్ వంశీ తో పాటు ఆయన తండ్రి, మండల పంచాయతీ అధికారి కందుకూరి రవిబాబు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ భరత్ వంశీ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల నుంచి నేర్చుకున్న అభ్యాసంతో పాటు చదువు, దాంతో భవిష్యత్తు వైపు ఒక నిర్మాణాత్మకమైన ప్రణాళిక, నిర్దిష్టమైన లక్ష్యం, స్ఫూర్తివంతమైన ఆలోచనలతో తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు. అంతేకాకుండా విద్యతో పాటు దేశం పట్ల అంకితమైన ప్రేమ, సంస్కృతి వైపు ఆలోచనలు ఉండాలన్నారు. దేశం కోసం పాటుపడే ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్ విభాగాల పట్ల, ఆర్మీలో చేరడం పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. విద్యార్థి దశలోనే ఉన్నత భావాలను పెంచుకుంటూ, సెల్ఫ్ రెస్పెక్ట్ సెల్ఫ్ మోటివేషన్ సెల్ఫ్ ఇన్స్పిరేషన్‌తో పాటు భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి త్యాగధ నులను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.

### జలంలో జాతీయ జెండాపై అభిమానం చాటిన చిన్నారులు

**- వినూత్న రీతిలో జాతీయ జెండాపై అభిమానం చాటిన చిన్నారులు**

**సూర్య రామడుగు**

అభిమానానికి ప్రాంతం ప్రదేశం అనేది ఏదీ కూడా ఉండదు అని నిరూపించారు ఈ చిన్నారులు.. మరి విషయం ఏంటో వివరాలలోకి వెళ్దామా.. రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందినదాసరి మల్లేశం కానిస్టేబుల్ కుమారులు దాసరి ఉత్కర్ష దాసరి ఆరుష్ తో పాటు మరో ఇద్దరుస్నేహితులు ఆటవిడుపులో భాగంగా రామడుగు మండలం మోతే శివారులోని వాగు లో ప్రవహించే నీటిలో (జలం) జాతీయ జెండాలను చేతపట్టి భారతదేశంలో తమ అభిమానాన్ని చాటుకున్నారు. భారతదేశంలో జాతీయ జెండాపై చిన్నారులు తమ అభిమానాన్ని జనంలో కాకుండా జలం (నీటి)లో వినూత్న రీతిలో అభిమానం చాటిన చిన్నారులను



అభినందిద్దాం మరి..

### జర్మనీ ఎలక్ట్రిషియన్ ఉద్యోగాల అవగాహనా సదస్సు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలో టాం కాం ఆధ్వర్యంలో జర్మనీ ఎలక్ట్రిషి యన్ ఉద్యోగాల అవగాహనా సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సులో సుమారు 200 మంది పాల్గొని తమ పేర్లు నమోదు చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధికల్పనాధికారి బింగి సత్తమ్మ, స్టడీ సర్కిల్ డైరెక్టర్ నరేష్, సీనియర్ అసిస్టెంట్ లింగమూర్తి, జూనియర్ సహా యకులు సదానందం, కుమార్ ఆర్ ప్రసన్న టాంకాం హైదరాబాద్ ప్రతి నిధులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలి

**- పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జీవో ఎంఎస్ నెంబర్ 25 ప్రకా రం ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యా పరంగా మీడియంల వారిగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయా లని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాముకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 25 ప్రకారం కాకుండా కమిషనర్ కార్యాలయం నుండి విభిన్నంగా ఉత్తర్వులు వచ్చినందున, ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో 25 ప్రకారం సర్దుబాటు చేయాలని వారన్నారు.

### పశు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**సూర్య మెట్‌పల్లి**



మండలంలోని చౌలమద్ది పశువైద్య కేంద్రాన్ని జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ బీ. ప్రకాష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తని ఖీలో భాగంగా పశువులకు గాలి కుంటు, వ్యాధి నివారణ టీకాల వివరాలు, అలాగే టీకాలకు సంబంధించి ఆన్ లైన్ అప్లోడింగ్ వివరాలను అడిగి తెలుసుకుని రికార్డ్స్ పరిశీలించారు. మెరుగైన పశువైద్య సేవలు అందించాలని పశువైద్య కేంద్రం ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. అనంతరం చౌలమద్ది పశువైద్య కేంద్రం ఆవరణలో మొక్కను నాటి, అనంతరం పశువైద్య డాక్టర్ సిబ్బంది అందిస్తున్న సేవలను అభినం దించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డా. కొమ్మెర మనీషా పటేల్, పశువైద్య సహాయక సిబ్బంది రమాదేవి, ఖాజా, ఆఫీస్ సబర్డినేట్ చిరంజన్, దిలీప్‌లు పాల్గొన్నారు.

### వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల యాజమాన్య సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన నిరసనలో భాగంగా రెండవ రోజున మంగళ వారం జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అంద జేశారు. పెండింగ్‌లో ఉన్న విద్యా ర్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల జాప్యంపై ప్రైవేటు కళాశాల యాజ మాన్య సమాఖ్య పిలుపు మేరకు జిల్లాకు చెందిన కళాశాల యజమానులు జగిత్యాల తహశీల్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి వెంటనే బకాయిలు విడుదల చేయాలని నిరసన తెలి యచేశామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, నలంద డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సి పల్ బి సురేష్, ఎన్ఎస్వి డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ గోపు మునిందర్ రెడ్డి, మల్లికార్జున్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

### గర్రెపల్లి మోడల్ స్కూలును సందర్శించిన ఇంటర్మీడియేట్ బోర్డ్ స్పెషల్ ఆఫీసర్

**సూర్య - సుల్తానాబాద్**



మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్ ను ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకే షన్ స్పెషల్ ఆఫీసర్ వి.రమణారావు మంగళవారం సందర్శించారు. పిల్లల హాజరు శాతం, వివిధ రికార్డులను, ప్రాక్టికల్ ల్యాబ్‌లను పరిశీలించారు. బోధన విధానాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. గోల్డి బాల్బీర్ కౌర్, అధ్యాపకులు పాల్గొన్నారు.